

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సినీకార్మికుల సభలో హామీలు ఇచ్చి ఎన్నికలకోడ్ ను ఉల్లంఘించినందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికలప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలు...

TGTEL/25/A0977

# తొవ్వ

స్వగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

## రాజగోపాల్ రెడ్డికి కూడా మంత్రి పదవి ఇస్తారా...




తెలంగాణ,క్యాబినెట్లో ఇంకా మూడు మంత్రి పదవులు కాళీ.... ఒకటి మైనారిటీ కోటాలో అజారుద్దీన్.. సుదర్శన్ రెడ్డి కి కాకుండా రాజగోపాల్ రెడ్డికి మంత్రిపదవి యోచనలో కాంగ్రెస్.. మరొకటి బీసీ కోటాలో ..మరొకరికి చాన్స్..యాదవ,కురుమ,మున్నూరు కాపు నుండి ఒకరికి మంత్రి చాన్స్ నేటి వరకు పూర్తి క్లారిటీ

సంపుటి : 1 | సంచిక : 63 | గురువారం 30-10-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

# అజారుద్దీన్‌కు మంత్రి పదవి

**జూబ్లీ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీ ఓట్లకోసం ఎత్తుగడ**

**శుక్రవారం మంత్రివర్గ విస్తరణ ఏర్పాట్లు**



**తొవ్వ ,ప్రతినిధి, అక్టోబర్ 29:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఏఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర మంత్రి వర్గంలో మాజీ క్రికెటర్? అజారుద్దీన్?కు అవకాశం కల్పించనుంది. శుక్రవారం రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం ఉంటుందని కాంగ్రెస్? పార్టీ వర్గాలు వెల్లడించాయి. అజారుద్దీన్?తో గవర్నర్ మంత్రిగా ప్రమాణం చేయించనున్నట్లు తెలుస్తోంది. ఆయనకు ఏ శాఖ కేటాయిస్తారనే దాని మీద ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.మంత్రివర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఆల్? ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ)లో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా, మరో ముగ్గురిని మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశముంది. అయితే ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజారుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతానికి మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది.మైనార్టీకి ఒక మంత్రి పదవి : రాష్ట్రంలో ఎప్పుడు మంత్రివర్గ విస్తరణ జరిగినా, ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి కేటాయించడం ఆనవాయితీగా వస్తుంది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఎక్కడా విజయం సాధించలేదు. నాంపల్లి నుంచి ఫిరోజ్?ఖాన్, షబ్బీర్? అలీ, అజారుద్దీన్? వంటి వారు ఓటమి చెందారు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు కాంగ్రెస్? పార్టీకి సాధ్యపడలేదు.ముస్లిం మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచనతో కాంగ్రెస్ హైకమాండ్? ఉంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అజారుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సైతం సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయం తీసుకుంది.ఆమోదం తెలుపని రాజ్‌భవన్ : గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్? కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ జిష్ణుదేవ్? వర్మ ఇంకా ఆమోదం తెలుపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం గ్రీన్? సిగ్నల్ ఇచ్చింది.

# జూబ్లీ ఎన్నికలలో గెలిచి తీరాలి

**డివిజన్ కి ఇద్దరు మంత్రుల ప్రచారం**

**మైనార్టీ ఓట్ల కోసం అజారుద్దీన్ కి మంత్రి పదవి ...**

**స్లమ్ ఏరియాల్లో ప్రజలకు కావల్సిన అవసరాలు తీర్చండి...**

**ఎన్నికల నేపథ్యంలో పలు రోడ్లు,అభివృద్ధి పనులు**

**ఎన్నికల నియమావళికి చెక్**



**తొవ్వ,ప్రతినిధి,అక్టోబర్ 29:** జూబ్లీ ఎన్నికలో గెలిచి తీరాలి .... ఇది మన ప్రెస్టీజ్ ఇష్యు అని అటు ఏఐసీసీ పెద్దలు ఇటు రాష్ట్ర ముఖ్యంమత్రి మంత్రులకు తెలిపినట్టు తెలుస్తుంది డివిజన్ కి ఇద్దరు మంత్రుల ప్రచారం చేసి ప్రజల అవసరాలను గుర్తించి ఎన్నికల నియమంవాలి పక్కన పెట్టి పనులు చేస్తున్నారు అధికార పార్టీ నేతలు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేసేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, కార్పొరేషన్ ఛైర్మన్లను కాంగ్రెస్ రంగంలోకి దించింది. నియోజకవర్గ ఉపఎన్నికల పర్యవేక్షణ బాధ్యతలను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అప్పగించడంతోపాటు ప్రతి డివిజన్‌కు ఇద్దరు మంత్రులను ఇంఛార్జీలుగా నియమించింది. ప్రతి పది పోలింగ్ బూత్?లకు ఒకరి లెక్కన ఇంఛార్జీ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వం ఉపఎన్నికలో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా ముందుకెళ్తోంది.విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ పక్కా వ్యూహం : జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ విజయం కోసం పక్కా వ్యూహాన్ని అమలుచేస్తోంది. సీఎం, ఉపముఖ్యమంత్రి మినహా మిగతా మంత్రులందరికీ ప్రచార బాధ్యతలను అప్పగించింది. ఒక్కో డివిజన్‌లో ఇద్దరు మంత్రులు వ్యక్తిగతంగా బాధ్యతలు తీసుకొని ప్రచారం ప్రచారం చేయడమే కాకుండా కార్యక్రమాలన్నింటిని పక్కాగా అమలు చేయాలని పార్టీ సూచించింది. వచ్చేనెల 9న ప్రచారం గడువు ముగిసే వరకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు ఎవరూ హైదరాబాద్ విడిచి వెళ్లరాదని స్పష్టం చేసింది.అందరూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రచారంలో పాల్గొనాలని, పెద్ద సంఖ్యలో అనుచరులతో తిరుగుతూ హడావుడి చేయకుండా 10 నుంచి 20 మందితో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించాలని సూచించింది. ఒక్కో డివిజన్‌కు కేటాయించిన ఇద్దరు మంత్రులు అక్కడున్న ప్రాంతాలను సమానంగా పంచుకొని ప్రచా రాన్ని పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయిలో తిరగాలని స్పష్టంచేసింది. వారికి సాయంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, పార్టీ అనుబంధ సంఘాలు పనిచేయాలని అధిష్ఠానం సూచించింది.ఓటర్లతో మమేకమయ్యే విధంగా : ఎవరు ఏ రోజు ఎన్ని ఇళ్లకు వెళ్లి ఎంతమంది ఓటర్లను కలవాలని ముందుగానే నిర్ణయించుకోవాలని సూచించింది. ఏదైనా ఒక డివిజన్‌లో లోపాలు సమీక్షిస్తే సవరించుకొని శ్రేణుల్లో ఉత్సాహం నింపేలా చర్యలు చేపట్టాలని పేర్కొంది. గత రెండు నెలలుగా నియోజకవర్గ బాధ్యతలను హైదరాబాద్ ఇంఛార్జీ, మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఇంటింటి ప్రచార కార్యక్రమాల నిర్వహణలో ఓటర్లకు దగ్గరయ్యేందుకు మంత్రులందరినీ పార్టీ రంగంలోకి దించింది. ఉపఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేయనున్నారు. సీఎం ప్రతిరోజు ప్రచార కార్యక్రమాలపై ఆరాతీస్తూ నేతలని అప్రమత్తం చేస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు : నియోజకవర్గంలోని డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. బోరబండ డివిజన్‌కి మంత్రి సీతక్క, సోమాజిగూడకు మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరిలక్ష్మణ్, షేక్‌పేటలో కొండాసురేఖ, వివేక్ వెంకటస్వామికి అప్పగించారు. ఎర్రగడ్డ డివిజన్ బాధ్యులుగా మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావును నియమించారు. యూసఫ్ గూడ డివిజన్ బాధ్యతలను మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌కు అప్పగించారు. వెంగళరావునగర్ బాధ్యతలను మంత్రులు తుమ్మలు నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరికి అప్పగించారు.రహమత్‌నగర్ డివిజన్ ఇంఛార్జీలుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఆయా మంత్రులంతా పోలింగ్ బూత్‌ల వారీగా పర్యవేక్షణ చేయనున్నారు. వివిధ వర్గాల ఓటర్లను, వారి కుటుంబాల ఓటర్లను నేరుగా కలుస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడప, గడపకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం చేయనున్నారు. నియోజకవర్గ ఉపఎన్నికల పర్యవేక్షణ బాధ్యతలు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అప్పగించారు



# మొంథా తుపానుతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ లు హెల్ప్ డెస్క్ లు అందుబాటులో ఉంచాలి ,అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి**



**తొవ్వ ,ప్రతినిధి ,అక్టోబర్ 29** మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి భారీ వర్షాలు కురుస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో వాయుగుండం ప్రభావంపై సీఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని దిశానిర్దేశం చేశారు.ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలి : పలుచోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసినందున ఎటువంటి నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ప్రభావం ఎక్కువ ఉండటంతో పాటు హైదరాబాద్, ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.గోల్కొండ, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం, పలు రైళ్లను దారి మళ్లించినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని, కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సీఎం సూచించారు.చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలి : వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని, నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సీఎం సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని అన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లో లెవల్ బ్రిడ్జిలు, కాజ్ వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని తెలిపారు.

# భారత్-చైనా చర్చలు..

## సరిహద్దు ప్రాంతాల్లో శాంతి



**ఢిల్లీ:** భారత్ – చైనా సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని నెలకొల్పడానికి ఇరు దేశాల మధ్య సైనిక చర్చలు జరిగినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. చుషుల్–మోల్డో సరిహద్దుల్లో ఈనెల 25న భారత్ భూభాగంలో చర్చలు జరిగినట్లు తెలిపింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాల్లో భాగంగా.. ఏడు ఘర్షణ పాయింట్ల నుంచి ఇరువైపులా.. సైన్యాన్ని పూర్తిగా తొలగించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఐదు పాయింట్ల నుంచి.. పెట్రోలింగ్ పునఃప్రారంభమైందన్నారు. తూర్పు లడఖ్‌లోని సరిహద్దుల్లో ఉద్రిక్తత పూర్తిగా తగ్గిందని విదేశాంగ శాఖ అధికారులు స్పష్టం చేశారు. భారత్– చైనా సరిహద్దు ప్రాంతాల్లో సంయు క్తంగా శాంతిని కాపాడేందుకు అంగీకరించారని విదేశాంగ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ చర్చల విషయాన్ని తాజాగా భారత ప్రభుత్వం కూడా ధ్రువీకరించింది. సరిహద్దుల్లో సమస్యల పరిష్కారం, స్థిరీకరణ తీసుకొచ్చే దిశగా చర్యలు చేపట్టేందుకు ఇరుదేశాలు అంగీకరించాయని పేర్కొంది. ఈ చర్చలు స్నేహపూర్వక, సంతోషకరమైన వాతావరణంలో జరిగాయని వెల్లడించింది. ఈ సమావేశంలో కార్ప్స్ కమాండర్ స్థాయి అధికారులు, జనరల్ స్థాయి ప్రత్యేక అధికారులు హాజరయ్యారు. 2025 ఆగస్టు 19న జనరల్ స్థాయి ప్రత్యేక అధికారుల 24వ చర్చల తర్వాత పశ్చిమ కమాండ్‌లో జనరల్ లెవల్ మెకానిజం కోసం జరిగిన తొలి భేటీ ఇదే అని విదేశాంగ శాఖ అధికారులు పేర్కొన్నారు. 2024 అక్టోబర్‌లో జరిగిన 22వ రౌండ్ కార్ప్స్ కమాండర్ స్థాయి సమావేశం తర్వాత పురోగతిని ఈ సమావేశంలో ఇరుపక్షాలు సమీక్ష జరిపాయని తెలిపారు. గత ఏడాది చర్చల తర్వాత.. ఇప్పటి వరకు సరిహద్దు ప్రాంతాలలో శాంతియుత వాతావరణం కొనసాగుతోందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న శాంతిని కొనసాగించేందుకు.. ఏవైనా సమస్యలు వస్తే ఇరు దేశాలు ఏకాభిప్రాయానికి వచ్చి పరిష్కరించుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు భారత్–చైనా విదేశాంగ శాఖలు వెల్లడించాయి.

## కూలిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఇల్లు..





మొంథా తుఫాను ప్రభావంతో.. కడపలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షం మూలంగా బ్రహ్మంగారిమఠంలో కుప్పకూలిన శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి నివాసం... ఈ..ఇల్లు 16వ శతాబ్దం నాటిదని.., సాక్షాత్తు బ్రహ్మంగారు నివసించిన ఈ..ఇంటిని మరమ్మత్తులు చేయకపోవడం వల్లే కూలిందంటున్న స్థానికులు ఈ ఘటనపై స్పందించి.. బ్రహ్మంగారి ఇంటి పునరుద్ధరణకు నారా లోకేశ్ ఆదేశాలు సాంస్కృతిక వారసత్వ సంపద పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కడప కలెక్టర్‌కు ఆదేశాలు..

# హైదరాబాద్‌లో భారీ వర్షం..



**హైదరాబాద్:** నగరంలోని పలు ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నగరంలో కురుస్తున్న వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. తరచూ.. సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హెూల్స్ గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హెూల్స్ దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. డీప్ మ్యాన్‌హెూల్స్ దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హెూల్స్ మూతలను తెరవకూడదని అశోక్ రెడ్డి సూచించారు. ఎమర్జెన్సీ కోసం జలమండలి హెల్ప్ లైన్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు. జంట జలాశయాల గేట్లు ఎత్తిన నేపథ్యంలో జలమండలి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా తెలంగాణలోని పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నగరంలో గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. వర్షాలతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. మ్యాన్‌హెూల్స్ పొంగిపొర్లుతున్నాయి. పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి, ఖాజాగూడ, నానక్‌రాం గూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, గాంధీనగర్, కవాడిగూడ, భోలక్‌పూర్, అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట, బర్కత్‌పురా, బీఎన్‌రెడ్డినగర్, మీర్‌పేట్, బాలాపూర్, బడంగ్‌పేట్, మహేశ్వ రం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, జవహర్‌నగర్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, దోమలగూడలో వర్షం కురుస్తోంది. నగర వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక..

**31 నుంచి కేటీఆర్ రోడ్‌షోలు..!**




జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భంగా ఈ నెల 31 నుంచి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామా రావు విస్తృత ప్రచారం చేపట్టనున్నారు. శుక్రవారం నుంచి నవంబర్ 9 వరకు పలుచోట్ల రోడ్‌షోలు చేపట్టనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన అక్టోబర్ 31న షేక్‌పేట్, నవంబర్ 1న రెహమత్ నగర్, నవంబర్ 2న యూసుఫ్‌గూడ, నవంబర్ 3న బోరబండ, నవంబర్ 4న సోమాజిగూడ, నవంబర్ 5న వెంగళరావు నగర్, నవంబర్ 6న ఎర్రగడ్డ డివిజన్లలో వరుసగా రోడ్ షోలు నిర్వహిస్తారు. నవంబర్ 8న షేక్‌పేట్, యూసుఫ్‌గూడ, రెహమత్ నగర్ డివిజన్లలో రోడ్ షో కార్యక్రమాల్లో పాల్గొంటారు.

# వికారంగా ఉంటూ వాంతులు వచ్చినట్లు అనిపిస్తుందా..?

## అయితే ఈ చిట్కాలను పాటించండి..!



వికారంగా ఉండడం లేదా వాంతికి వచ్చినట్లు అనిపించడం వంటి సమస్యలు సాధారణంగా మనకు అప్పుడప్పుడు వస్తుంటాయి. గర్భిణీలకు అయితే ఈ సమస్యలు సహజంగానే ఉంటాయి. కానీ వికారం, వాంతులు అనేవి కేవలం గర్భిణీలకే కాదు, అందరికీ అప్పుడప్పుడు వస్తుంటాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. జీర్ణ సమస్యలు ఉన్నవారికి, ఫుడ్ పాయిజన్ అయినప్పుడు, ఫుడ్ అలర్జీలు ఉన్నవారు పడని ఆహారం తిన్నప్పుడు, కలుషితమైన ఆహారం లేదా ద్రవాలను తీసుకున్నప్పుడు, పలు రకాల మందులను వేసుకున్నప్పుడు, పలు ఇతర కారణాల వల్ల కూడా ఈ సమస్యలు వస్తుంటాయి. అయితే ఈ సమస్యల నుంచి బయట పడేందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో పదార్థాలతోనే సహజసిద్ధంగానే ఈ సమస్యల నుంచి బయట పడవచ్చు. అందుకు కొన్ని చిట్కాలను పాటించాల్సి ఉంటుంది.

**అల్లం, పుదీనా రసం..**

వికారంగా ఉండడం, వాంతికి వచ్చినట్లు అనిపించడం వంటి సమస్యలు ఉంటే అల్లం అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి వికారం, వాంతులు తదితర సమస్యల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. అల్లం రసం తీసుకోవడం వల్ల వికారం నుంచి బయట పడవచ్చు. వాంతులు అవకుండా అడ్డుకోవచ్చు. రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు 1 టీస్పూన్ అల్లం రసం సేవిస్తుండాలి. దీని వల్ల ఆయా సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే పుదీనా ఆకుల రసాన్ని సేవించడం వల్ల కూడా ఎంతో ఉపశమనం లభిస్తుంది. పుదీనాలో యాంటీ స్పాస్‌మోడిక్ గుణాలు ఉంటాయి. ఇవి కడుపు నొప్పి, వాంతులు, వికారం సమస్యలను తగ్గిస్తాయి. పుదీనా ఆకుల రసాన్ని ఒక టీస్పూన్ చొప్పున రోజుకు 3 పూటలా భోజనం చేసిన అనంతరం సేవిస్తుండాలి. దీంతో ఆయా సమస్యలు తగ్గుతాయి.

**విటమిన్ బి6..**

విటమిన్ బి6 ఉన్న ఆహారాలను తీసుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. విటమిన్ బి6 మనకు ఎక్కువగా చేపలు, చికెన్, కోడిగుడ్లు, సోయాబీన్, తృణ ధాన్యాలు, కూరగాయల్లో లభిస్తుంది. ఈ ఆహారాలను తీసుకుంటున్నా కూడా వాంతులు, వికారం సమస్యల నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా గర్భిణీలకు ఎంతో మేలు జరుగుతుంది. ఇక మనం తరచూ ఉపయోగించే నిమ్మకాయలు కూడా ఈ సమస్యల నుంచి మనల్ని బయట పడేలా చేస్తాయి. నిమ్మకాయలను దగ్గర పెట్టుకుని ఎప్పుడూ వాసన పీలుస్తుండాలి.

దీని వల్ల వికారం సమస్యను తగ్గించుకోవచ్చు. అలాగే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా నిమ్మరసం, తేనె కలిపి తాగుతున్నా కూడా సమస్యలు తగ్గుతాయి. ఇలా రోజుకు 3 సార్లు తాగవచ్చు.

**వీటిని తీసుకోవాలి..**

వాంతులు, వికారం వంటి సమస్యలు ఉన్నవారు అరటి పండ్లను తింటుంటే ఉపయోగం ఉంటుంది. పుచ్చకాయలు, తర్బూజాలను కూడా తినవచ్చు. వీటి జ్యూస్‌ను తాగుతుంటే ఫలితం ఉంటుంది. చికెన్ లేదా వెజిటబుల్ సూప్‌ను సైతం తాగవచ్చు. ఇవి కూడా ఆయా సమస్యల నుంచి బయట పడేలా చేస్తాయి. ఇక ఈ సమస్యలు ఉన్నవారు నూనె పదార్థాలను తినకూడదు. కారం, మసాలాలు, ఘాటైన వాసన కలిగిన ఆహారాలు, తియ్యని పదార్థాలు, టీ, కాఫీ, మద్యం వంటి ఆహారాలు, పానీయాలను తీసుకోకూడదు. తిన్న వెంటనే నిద్రించకూడదు. కాసేపు వాకింగ్ చేస్తే మంచిది.

ఒకేసారి అతిగా కాకుండా కొద్ది కొద్దిగా ఎక్కువ సార్లు తినడం అలవాటు చేసుకోవాలి. ఈ చిట్కాలను పాటిస్తూ ఆహారాలను తీసుకుంటుంటే వాంతులు, వికారం సమస్యల నుంచి సులభంగా బయట పడవచ్చు.

# చెవి నొప్పి తగ్గేందుకు సహజసిద్ధమైన ఇంటి చిట్కాలు..



చెవి ఇన్‌ఫెక్షన్ లేదా చెవిలో నొప్పి, ఇతర చెవి సమస్యలు సాధారణంగా చాలా మందికి తరచూ వస్తూనే ఉంటాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఉన్నవారిలో, ఆహారపు అలర్జీలు ఉన్నా, పోషకాల లోపం, చెవి లోపల అంతర్గత గాయాలు అయినప్పుడు, వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నప్పుడు సహజంగానే కొందరికి చెవి సమస్యలు వస్తాయి. కొందరికి చెవుల్లో నుంచి ద్రవం బయటకు వచ్చి నొప్పి ఇంకా ఎక్కువగా ఉంటుంది. దీంతో తీవ్రమైన ఇబ్బందిగా అనిపిస్తుంది. కొందరికి కేవలం ఒక చెవిలోనే ఈ సమస్యలు వస్తాయి, మరికొందరికి రెండు చెవుల్లోనూ ఇలా అవుతుంది. చిన్నారుల్లో చెవి సమస్యలు తరచూ వస్తుంటాయి. అయితే ఈ సమస్య ఎవరికి వచ్చినా సరే అందుకు కొన్ని ఇంటి చిట్కాలు అద్భుతంగా పనిచేస్తాయి. వీటిని పాటించడం వల్ల అన్ని రకాల చెవి సమస్యల నుంచి బయట పడవచ్చు. చెవి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఉప్పు, వెల్లుల్లి..**

చెవి ఇన్‌ఫెక్షన్, చెవి నొప్పిని తగ్గించేందుకు ఉప్పు బాగా పనిచేస్తుంది. కొద్దిగా ఉప్పును తీసుకుని పెనంపై వేడి చేసి దాన్ని వస్త్రంలో చుట్టి దాంతో నొప్పి ఉన్న చెవిపై 5 నుంచి 10 నిమిషాల పాటు కాపడం పెట్టాలి. ఇలా రోజుకు 2 నుంచి 3 సార్లు చేస్తుంటే చెవిలో ఉండే ద్రవం బయటకు వస్తుంది. నొప్పి, వాపు తగ్గిపోతాయి. ఇన్‌ఫెక్షన్ నుంచి బయట పడవచ్చు. ఇలా తగ్గే వరకు చేయవచ్చు. అలాగే చెవి సమస్యలను తగ్గించేందుకు వెల్లుల్లి కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. రెండు వెల్లుల్లి రెబ్బలు, రెండు లవంగాలను తీసుకొని ఒక టేబుల్ టీస్పూన్ నువ్వుల నూనెలో బాగా వేడి చేయాలి. అనంతరం ఆ నూనెను వడబోసి దాన్ని నొప్పిగా ఉన్న చెవిలో రెండు చుక్కల చొప్పున వేయాలి. దీని వల్ల తక్షణమే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా రోజుకు 2 సార్లు చేస్తుంటే చెవి ఇన్‌ఫెక్షన్ సైతం తగ్గిపోతుంది.

**తులసి ఆకులు..**

తులసి ఆకులకు ఆయుర్వేదంలో ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. వీటిల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఇవి ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. తులసి ఆకులను దంచి రసం తీసి దాన్ని చెవిలో రెండు చుక్కల చొప్పున వేయాలి. దీని వల్ల నొప్పి నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. అలాగే తులసి ఆకుల రసాన్ని కొబ్బరినూనెలో కలిపి ఆ మిశ్రమంలో కాటన్ బాల్ ముంచి దాని సహాయంతో చెవి లోపల, చెవి అంచు చుట్టూ, చెవి వెనుక సున్నితంగా మర్దనా చేయాలి. ఇలా చేస్తుంటే చెవి ఇన్‌ఫెక్షన్ తగ్గిపోతుంది. అదేవిధంగా చెవి సమస్యలను తగ్గించేందుకు యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. ఒక భాగం ఆపిల్ సైడర్ వెనిగర్ ను సమానమైన నీరు లేదా ఆల్కహాల్ తో కలపాలి. ఈ ద్రావణంలో కాటన్ బాల్ వేసి ఆ కాటన్ బాల్ ను చెవిలో ఐదు నిమిషాలపాటు పెట్టడం వల్ల చెవి నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. దీంతోపాటు ఇన్‌ఫెక్షన్ కూడా తగ్గుతుంది.

**ఆలివ్ ఆయిల్..**

కొద్దిగా ఆలివ్ ఆయిల్ ను తక్కువ మంట మీద వేడి చేసి గోరువెచ్చగా ఉన్న నూనెను రెండు చుక్కల చొప్పున చెవులలో వేసుకోవటం వల్ల చెవి నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. ఆలివ్ ఆయిల్‌లో ఉండే యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు నొప్పి, ఇన్‌ఫెక్షన్‌ను తగ్గించడంలో సహాయం చేస్తాయి. అలాగే ఈ చిట్కాను పాటించడం వల్ల చెవి శుభ్రంగా మారుతుంది. ఇక మెడకు సంబంధించిన వ్యాయామాలను చేస్తున్నా కూడా చెవి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే చల్లని లేదా వేడి ప్యాక్‌లను పెట్టుకోవడం వల్ల కూడా నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. ముల్లేయిన్ అనే మొక్క పువ్వుల నుంచి తయారు చేసిన నూనెను చెవుల్లో వేయడం వల్ల కూడా ఫలితం ఉంటుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తుంటే చెవి నొప్పి, ఇన్‌ఫెక్షన్ తగ్గిపోతాయి.

# జీడిపప్పుతో పాలను ఇలా తయారు చేసి రోజూ తాగండి..



జీడిపప్పును మనం తరచూ తింటూనే ఉంటాం. వీటిని తీపి పదార్థాల తయారీలో వాడుతారు. మసాలా వంటకాల్లోనూ జీడిపప్పును వేస్తుంటారు. దీని వల్ల వంటకాలకు చక్కని రంగు, రుచి వస్తాయి. జీడిపప్పును నేరుగా లేదా వేయించుకుని కూడా తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటుంది. అయితే ఈ పప్పును తినడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. కనుక రోజూ ఈ పప్పును గుప్పెడు మోతాదులో తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తుంటారు. అయితే జీడిపప్పును నేరుగా కాకుండా వీటితో పాలను తయారు చేసి కూడా తీసుకోవచ్చు. జీడిపప్పు పాలు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. అనేక పోషకాలను అందిస్తాయి. జీడిపప్పు పాలను రోజూ ఒక కప్పు మోతాదులో ఉదయం తాగుతుంటే ఎంతో మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. జీడిపప్పును రోజూ నేరుగా తినలేమని అనుకునేవారు వీటితో పాలను తయారు చేసి రోజూ తాగితే ఎంతో లాభం ఉంటుందని అంటున్నారు.

**హైబీపీ ఉన్నవారికి..**

జీడిపప్పుల్లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. కనుక జీడిపప్పు పాలను రోజూ సేవిస్తుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. జీడిపప్పులో మెగ్నిషియం, పొటాషియం అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి బీపీని నియంత్రిస్తాయి. కనుక ఈ పాలను రోజూ తాగుతుంటే హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. జీడిపప్పులో మెగ్నిషియం, కాపర్, విటమిన్ కె, క్యాల్షియం, విటమిన్ డి అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక ఈ పాలను రోజూ తాగుతుంటే ఎముకలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

**కంటి ఆరోగ్యానికి..**

జీడిపప్పులో లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కంటిలోని రెటీనాను రక్షిస్తాయి. దీని వల్ల కళ్లలోని కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో వృద్ధాప్యంలో కళ్లలో శుక్లాలు రాకుండా చూసుకోవచ్చు. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. జీడిపప్పు పాలలో కాపర్ అధిక మొత్తంలో లభిస్తుంది. ఇది మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల చర్మం సురక్షితంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. జీడిపప్పు పాలలో జింక్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీని వల్ల సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. జీడిపప్పు పాలలో అధికంగా ఉండే ఐరన్, కాపర్ ఎర్ర రక్త కణాలు వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో రక్తహీనత తగ్గుతుంది.

**ఇలా తయారు చేయాలి..**

ఇక జీడిపప్పు పాలను ఇంట్లోనే ఎంతో సులభంగా తయారు చేసుకోవచ్చు. బయట మార్కెట్‌లో లభించే జీడిపప్పు పాలను తాగాల్సిన పనిలేదు. జీడిపప్పు పాలను తయారు చేసేందుకు గాను 1 కప్పు జీడిపప్పు, 4 కప్పుల నీళ్లు, పప్పును నానబెట్టేందుకు మరి కొన్ని నీళ్లు, చిటికెడు సముద్రపు ఉప్పు, ఒక టీస్పూన్ తేనె (రుచి కోసం) తీసుకోవాలి. ముందుగా జీడిపప్పును నీటిలో వేసి రాత్రంతా నానబెట్టాలి. లేదా కనీసం 4 గంటలపాటు అయినా నానబెట్టాలి. తరువాత వాటిని తీసి 4 కప్పుల నీళ్లను పోసి అందులోనే ఉప్పు, తేనె వేసి కలిపి ఆ మిశ్రమాన్ని బ్లెండర్‌లో వేసి మెత్తగా పట్టుకోవాలి. దీంతో క్రీమ్ లాంటి మెత్తని పేస్ట్ లా ఉండే పాలు రెడీ అవుతాయి. అవసరం అనుకుంటే ఇంకొన్ని నీళ్లను కలుపుకోవచ్చు. ఇలా జీడిపప్పు పాలను తయారు చేసి గాలి చొరబడని సీసాలో నిల్వ చేసుకుంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు ఈ పాలను తాగవచ్చు. ఈ పాలను ఉదయం బ్రేక్ ఫాస్ట్ అనంతరం సేవిస్తే ఎంతో ఫలితం ఉంటుంది. ఇలా జీడిపప్పు పాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## భారీ వర్షాల నేపథ్యంలో స్వయంగా రంగంలోకి దిగిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

### డోర్నకల్ రైల్వేస్టేషన్ లో ప్రయాణికులకు ఆహారపదార్థాలు, వాటర్ బాటిల్స్ అందించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**తొవ్వ,ప్రతినిధి ,అక్టోబర్ 29:**
జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా డోర్నకల్ లో గోల్కొండ ఎక్స్ప్రెస్ మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైలు నిలిపివేయడం జరిగింది. ఈ సందర్భంగా రైలులో ఉన్న ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి సంబంధిత పోలీసు అధికారులను సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఎస్పీ మార్గదర్శకత్వంలో మహబూబాబాద్ టౌన్ సీఐ మహేందర్ రెడ్డి , రూరల్ సీఐ సరవయ్య , డోర్నకల్ సీఐ చంద్రమౌళి సిబ్బంది, ఎస్ఐలు కానిస్టేబుళ్లు రైల్వే స్టేషన్‌కు చేరుకొని రైలులోని ప్రయాణికులకు వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లు, పులిహోర పొట్లాలు అందజేశారు. రైలు ఆలస్యం అయినప్పటికీ, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా పోలీసు సిబ్బంది సకాలంలో సహాయం అందించి మానవతా సేవను చాటారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, “మహబూబాబాద్ పోలీస్ ఎప్పుడూ ప్రజలతో ఉంటుందని . అత్యవసర పరిస్థితుల్లో ఎక్కడైనా సహాయం అవసరమైతే ప్రజలు నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చు” అని తెలిపారు.ప్రజలకు సేవ చేయడం పోలీసుల ప్రధాన ధ్యేయమని, వర్షం వంటి విపత్తు సమయంలో ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తామని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

### పాల్గొన్న ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్



**తొవ్వ ,ప్రతినిధి ,అక్టోబర్ 29:**
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ విభాగం ఆధ్వర్యంలో క్రీడా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ క్రమంలో మరిపెడ మండల కేంద్రంలోని ఆడిటోరియంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ క్లోజింగ్ ప్రోగ్రామ్ ను జిల్లా పోలీస్ అధికారి సుదీర్ రామ్నాథ్ కేకన్, ప్రారంభించారు.సెమీ ఫైనల్స్, ఫైనల్ మ్యాచ్ ను తిలకించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని, వారి సేవా స్ఫూర్తి ప్రతి పోలీస్ సిబ్బందికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా జట్టు భావనను పెంపొందిస్తాయని తెలిపారు.తరువాత విజేతలకు, పాల్గొన్న అందరికీ, మరియు టోర్నమెంట్ నిర్వాహకులకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తొర్రుర్ డీఎస్పీ కృష్ణ కిషోర్ గారు,మరిపెడ సీఐ రాజకుమార్ గౌడ్, ఎస్ఐలు వీరభద్ర రావు, పిల్లల రాజు, ప్రమోద్ కుమార్,సంతోష్,సిబ్బంది మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# విటమిన్ సి వల్ల అసలు మన శరీరానికి కలిగే ఉపయోగాలు ఏమిటి..?

## రోజుకు ఎంత అవసరం..?

మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాల్లో విటమిన్ సి కూడా ఒకటి. దీని వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అందరికీ తెలుసు. అయితే కేవలం ఇదే కాదు, ఇంకా అనేక రకాల పనులకు కూడా మనకు విటమిన్ సి అవసరం అవుతుంది. విటమిన్ సి మనకు అనేక ఆహారాల్లో లభిస్తుంది. ఇది కణజాలాలకు మరమ్మత్తులు చేస్తుంది. కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఎంజైమ్‌ల పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారేలా చేస్తుంది. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇలా విటమిన్ సి మనకు ఎన్నో రకాలుగా ఉపయోగం పడుతుంది. ఇది నీటిలో కరిగే విటమిన్. కనుక శరీరం ఈ విటమిన్‌ను నిల్వ ఉంచుకోలేదు. కాబట్టి ఈ విటమిన్‌ను మనం రోజూ తప్పనిసరిగా శరీరానికి అందించాల్సి ఉంటుంది. విటమిన్ సి లోపం ఉంటే మన శరీరం మనకు పలు లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది. సాధారణంగా విటమిన్ సి ని మనం రోజూ మనుకు తెలియకుండానే తీసుకుంటాం. ఇది అనేక ఆహారాల్లో ఉంటుంది. కనుక విటమిన్ సి లోపం రాదు. కానీ కొందరు రోజూ ఒకేలాంటి ఆహారం తింటారు. అలాంటి వారితోపాటు మహిళల్లో విటమిన్ సి లోపం వచ్చే అవకాశాలు ఉంటాయి. ఈ లోపం ఉంటే తీవ్రమైన నీరసం, అలసట ఉంటాయి. శరీర మానసిక స్థితిలో సైతం మార్పులు వస్తాయి. బరువు తగ్గుతారు. కీళ్లు, కండరాల నొప్పులు ఉంటాయి. సులభంగా గాయాలు అవుతుంటాయి. పుండ్లు త్వరగా మానవు. దంతాలు, చిగుళ్ల సమస్యలు ఉంటాయి. చిగుళ్ల నుంచి రక్తస్రావం అవుతుంది. జుట్టు బలహీనంగా మారి రాలిపోతుంది. జుట్టు చివర్లు చిట్లిపోతాయి. చర్మం పొడిబారి కాంతిహీనంగా కనిపిస్తుంది. ఇలా విటమిన్ సి లోపం ఉన్నవారిలో లక్షణాలు కనిపిస్తాయి. విటమిన్ సి ఉండే ఆహారాలను తీసుకుంటే హైబీపీ తగ్గుతుంది. మూత్ర విసర్జన సాఫీగా అవుతుంది. మూత్రాశయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. రక్త నాళాల గోడలపై పడే ఒత్తిడి తగ్గుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. విటమిన్ సి వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి అవుతుంది. ఇది చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. మన శరీరం మనం తిన్న ఆహారాల్లో ఉండే ఐరన్‌ను సరిగ్గా శోషించుకోవాలంటే అందుకు విటమిన్ సి అవసరం అవుతుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు నియంత్రణలో ఉండాలంటే విటమిన్ సి అవసరం అవుతుంది. అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలోనూ విటమిన్ సి పనిచేస్తుంది. ఇక విటమిన్ సి మనకు వయస్సును బట్టి నిర్దిష్టమైన మోతాదులో రోజూ అవసరం అవుతుంది. సాధారణంగా విటమిన్ సి 18 ఏళ్ల లోపు వయస్సు ఉన్నవారికి అయితే రోజుకు 40 నుంచి 60 మిల్లీగ్రాములు అవసరం అవుతుంది. అదే 18 ఏళ్లకు పైబడిన వారికి అయితే రోజుకు 90 మిల్లీగ్రాములు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు రోజుకు 120 మిల్లీగ్రాముల విటమిన్ సి అవసరం అవుతుంది. విటమిన్ సి మనకు అనేక ఆహారాల్లో లభిస్తుంది. ఇది మనం రోజూ తినే కూరగాయలు, ఆకుకూరల్లో అధికంగా ఉంటుంది. అలాగే సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా తినవచ్చు. నారింజ పండ్లు, నిమ్మ, ఉసిరి, గ్రేప్ ఫ్రూట్, ద్రాక్ష, కివి పండ్లు, క్యాప్సికం, టమాటా, వెల్లుల్లి, పైనాపిల్, బొప్పాయి, పచ్చి బఠానీలు, అరటి పండ్లు, యాపిల్, కొత్తిమీర, పుదీనా, క్యాబేజీ, బ్రోకలీ, కాలిఫ్లవర్ వంటి పండ్లు, కూరగాయలను అధికంగా తింటుంటే విటమిన్ సి ని పొందవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చు.

# అమరావతి కేంద్రంగా మరో జిల్లా

**విజయవాడ, అక్టోబరు 29**
ఆంధ్రప్రదేశ్‌లో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటుతో పాటు పేర్ల మార్పుపై ప్రభుత్వం చేపట్టిన కసరత్తు చివరి దశకు వచ్చింది. ఈ అంశాలపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం మంగళవారం మధ్యాహ్నం సీఎం చంద్రబాబుతో సమావేశం కానుంది. ఈ కీలక భేటీలో జిల్లాల సరిహద్దులు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటు, పేర్ల మార్పుపై రాష్ట్రవ్యాప్తంగా అందిన అర్జీలు, వినతులపై చర్చిస్తారు. సీఎం చంద్రబాబు సూచనలు తీసుకుని మంత్రివర్గ ఉపసంఘం తుది నివేదికను రూపొందించనుంది. కొత్త జిల్లాలు, మండలాలు రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించిన ఈ నివేదికను నవంబరు 7వ తేదీన జరిగే ఏపీ కేబినెట్ భేటీలో చర్చించి ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. ఆ తరువాత ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, చివరగా గెజిట్‌ను విడుదల చేస్తారు. జనగణన ప్రక్రియ ఉన్న కారణంగ ఈ మొత్తం ప్రక్రియను డిసెంబరు 31వ తేదీ లోగానే పూర్తిచేయాలని కూటమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్, మండల, గ్రామ సరిహద్దులు, పేర్ల మార్పుపై ప్రభుత్వం ఏడుగురు మంత్రులతో ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఆగస్టు 13న తొలి సమావేశం నిర్వహించి, అనంతరం జిల్లాల వారీగా ప్రజలు, వివిధ వర్గాలు, ప్రజాసంఘాల నుంచి వినతులు స్వీకరించింది. ఇటీవల జరిగిన భేటీలో అందిన అన్ని అర్జీలపై చర్చించి, జిల్లాల అధికారుల నుంచి అభిప్రాయాలు సేకరించింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో కొత్త జిల్లా ఏర్పాటుకు సీఎం చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీ మేరకు రంపచోడవరం, చింతూరు డివిజన్లతోపాటు 4 విలీన మండలాలతో జిల్లా ఏర్పాటుకు ప్రతిపాదన సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రస్తుతం రంపచోడ వరం నుంచి జిల్లా కేంద్రమైన పాడేరుకు 187 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. అలాగే, అమరావతి కేంద్రంగా పల్నాడు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లోని కొన్ని నియోజకవర్గాలతో కొత్త జిల్లా ఏర్పాటు ప్రతిపాదన ఉంది. సచివాల యం, అసెంబ్లీ, కొత్త భవనాల నిర్మాణం పూర్తవుతున్న నేపథ్యంలో శాంతిభద్రతల నిర్వహణ, ప్రొటోకాల్ విధుల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని అమరావతిని కొత్త జిల్లా ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. వీటితో పాటు మదనపల్లె కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు ఉన్న సాధ్యాసాధ్యాల నివేదికను కూడా సమర్పించను న్నారు. మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేస్తామని చంద్రబాబు గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. అందులో భాగంగా మార్కాపురం కేంద్రంగా కనిగిరి, గిద్దలూరు, దర్శి, మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గాల తో జిల్లా ఏర్పాటుకు ఉపసంఘం సిఫార్సు చేసింది. అద్దంకి నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే అంశంపై స్థానిక ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపాలనే ప్రతిపాదన ఉంది. రామాయపట్నం పోర్టు ఏర్పాటు చేస్తున్నారు కనుక కందుకూరును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో కొనసాగించాలా? లేక ప్రకాశం జిల్లాలో చేర్చాలా? అనే అంశంపై రేపు సమావేశంలో డిసైడ్ చేయనున్నారు. అద్దంకి, మడకశిర సహా సుమారు 10 కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. పరిపాలనా సౌలభ్యం మేరకు, ఒక నియోజకవర్గం రెండు, 3 రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఉంటే ఒకే నియోజకవర్గ పరిధిలోకి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆదోని మండలంలో జనాభా ఎక్కువగా ఉన్నందున, ఈ మండలాన్ని విభజించాలని ప్రజల వినతులపైనా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మండపేట, కొత్తపేట, ఎస్.కోట సహా కొన్ని నియోజక వర్గాలను మరో జిల్లాకు మార్చాలనే ప్రతిపాదనలు ఉపసంఘం సీఎం దృష్టికి తీసుకెళ్లనుంది. న్యూఇయర్‌కు కొత్తగా ఆరు జిల్లాలు. తెలంగాణ నుంచి ఏపీ విడిపోయిన తర్వాత 13 జిల్లాలు ఉండేవి. దాన్ని జగన్ సర్కార్ 26 జిల్లాలుగా మార్చింది. జిల్లా కేంద్రాలు, సరిహద్దులు, జిల్లాల పేర్లపై వివాదం రగడ నలుగుతూనే ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీకి వివిధ జిల్లాల నుంచి ఎక్కువగా వినతులు వచ్చాయి. వాటిలో కొత్త జిల్లాల ఏర్పాటు వ్యవహారం ఉంది. దీనిపై చంద్రబాబు ప్రభుత్వం దృష్టి సారించిందని తెలుస్తోంది. ఇందుకు కారణాలు లేకపోలేదు. వచ్చే ఏడాది నుంచి కేంద్రప్రభుత్వం జనగణన చేపట్టనుంది. ఈ నేపథ్యంలో 2026 జనవరి ఒకటి నుంచి 2027 మార్చి చివరకు వరకు జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు, పేర్ల మార్పుకు ఎలాంటి అవకాశం ఉండదు. ఈ పని చేసినా ఈ ఏడాది డిసెంబర్ 31లోగా చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఎన్నికల హడావుడి నెలకొననుంది, ఆ తర్వాత కొత్త జిల్లాల ఏర్పాటు చేయడం దాదాపు అసాధ్యం. ఉత్తరాంధ్ర-సీమలో ఒకొక్కటి. ఈలోగా ఆ పని చేయాలన్నది కూటమి ప్రభుత్వం ఆలోచన. దీని ఆధారంగా చకచకా అడుగులు వేస్తోంది. తెలంగాణ కంటే ఆంధ్రప్రదేశ్.. జనాభా, భౌగోళికంగా పెద్దది. ప్రస్తుతం 26 జిల్లాలు ఉన్నాయి. వీటిని 32 జిల్లాలుగా చేయాలని ప్లాన్ చేస్తోంది కూటమి సర్కార్. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొత్త జిల్లాలపై సాధ్యాసాధ్యాలపై దృష్టి సారించింది. ఇప్పటికే వివిధ జిల్లాల ప్రజల నుంచి వినతులు స్వీకరించింది కేబినెట్ సబ్ కమిటీ. కొన్ని జిల్లాలు విస్తీర్ణ పరంగా పెద్దదిగా ఉన్నాయి. జిల్లా కేంద్రాలకు రాకపోకలకు సుదూరంగా ఉండడం దీనికి కారణమైంది. వాటిపై ఇప్పుడు చంద్రబాబు సర్కార్ ఫోకస్ చేసింది. న్యూఇయర్ లోపు కొత్తగా ఆరు జిల్లాలను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఉమ్మడి శ్రీకాకుళం నుంచి పలాస, ప్రకాశం నుంచి మార్కాపురం, చిత్తూరు జిల్లా మదనపల్లె, నెల్లూరు నుంచి గూడూరు, కడప నుంచి రాజంపేట, గుంటూరు నుంచి అమరావతి కొత్త జిల్లాలుగా ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తోంది. దీనిపై కొన్నాళ్లు ప్రచారం సాగుతోంది కూడా. ఈ రెండు నెలల్లో మంత్రివర్గం ఉప సంఘం ఇచ్చే నివేదికను కేబినెట్‌లో పెట్టి చర్చించనుంది. ఈ రెండు నెలల్లో కొత్త జిల్లాల వ్యవహారానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని భావిస్తోంది. లేకుంటే మరో 15 నెలలు ఆగాల్సి వుంటుంది. ఈలోగా ఎన్నికలకు సమయం ముంచుకొస్తుంది. ఈ ఏడాది డిసెంబర్ మూడో వారానికి వాటిని పూర్తి చేయాలని ఆలోచన చేస్తోంది. వచ్చే ఏడాది జనవరి 26 నుంచి కొత్త జిల్లాలను అమల్లోకి తీసుకురావాలని భావిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నారు

# అప్రమత్తమైన విద్యుత్ శాఖ



**ఆలమూరు (కొత్తపేట)**
ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం మరింత తీవ్ర రూపం దాల్చి పెను తుఫాన్ గా మారనుంది. సోమవారం ఉదయం 9 గంటల నుండి వర్షాలు మొదలయ్యాయి. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, ఈ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైల ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించడంతో ఏపీఎస్ డిసిఎల్ ఉన్నతాధికారులు, ఏడిఈ శ్రీధర్ ఆదేశాల మేరకు ఆలమూరు మండలంలో ఎలక్ట్రికల్ ఏఈ ప్రసాద్, లైన్ ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం, సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సిబ్బంది అప్రమత్తమయ్యారు. విద్యుత్ తీగలపై ఉన్న కొమ్మలను ఇప్పటికే తొలగించారు. విద్యుత్ స్తంభాలతో పాటు క్రేన్లను కూడా అందుబాటులో ఉంచారు. విపరీతమైన గాలులు వీస్తున్నప్పుడు ఎవ్వరూ బయటకు రావొద్దు. చెట్లు కింద, కరెంటు స్తంభాలు వద్ద ఉండవద్దని, తడి చేతులతో స్విచ్లు వెయ్యవద్దని వారు హెచ్చరించారు. ఏ క్షణంలోనైనా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా సకాలంలో అందించనునట్లు వారు వెల్లడించారు. మీ మీ గ్రామాల్లో ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపడితే వెంటనే సమీపంలో గల లైన్ మేన్ లకు సమాచారం అందించాలని అన్నారు. కొన్ని సమయాల్లో విద్యుత్కు అంతరాయం ఏర్పడవచ్చునని ముందుగా కొవ్వొత్తులు ఉంచుకోవాలని తెలిపారు.

# బ్యాంకుల ప్రారంభానికి తుఫాను అడ్డంకి



**గుంటూరు, అక్టోబరు 29**
భారీ తుఫాన్ ఏపీని భయపెడుతోంది. ప్రచండ వాయుగుండం తీరానికి దగ్గరవుతోంది. 13 కిలోమీటర్ల వేగంతో తీరం వైపు దూసుకొస్తోంది. వాయుగుండం ప్రభావంతో ఏపీవ్యాప్తంగా వర్షాలు ప్రారంభం అయ్యాయి. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు భారీ వర్షాలు దంచి కొడుతున్నాయి. ఏపీ ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అన్ని జిల్లాలను అప్రమత్తం చేసింది. అయితే కీలకమైన కొన్ని కార్యక్రమాలను వాయిదా వేసింది ఏపీ ప్రభుత్వం. ముఖ్యంగా అమరావతి రాజధాని లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఒక కార్యక్రమం వాయిదా పడడం కాస్త ఇబ్బందికరమే. ఇప్పటివరకు అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ప్రారంభిస్తుందనగా తుఫాను ప్రభావంతో కార్యక్రమం నిలిచిపోయింది. అమరావతి రాజధాని లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాలుగు ఎకరాల స్థలంలో ప్రధాన కార్యాలయం నిర్మాణానికి ముందుకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం వద్ద 12 కోట్ల రూపాయలకు భూమిని కొనుగోలు చేసింది. మరోవైపు ప్రధానమైన 12 బ్యాంకులు తమ ప్రాంతీయ కార్యాలయ భవనాలను ఒకే చోట నిర్మాణం చేపట్టాలని భావించాయి. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సమక్షంలో శంకుస్థాపన పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అనుకున్నాయి. ఇది ఒక విధంగా చెప్పాలంటే కేంద్ర ప్రభుత్వం అమరావతి రాజధానికి పూర్తిగా భరోసా ఇచ్చినట్టు అవుతుంది. బ్యాంకు కార్యాలయాలు అంటే కేంద్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తాయి. అందునా రిజర్వ్ బ్యాంకు అమరావతిలో భవన నిర్మాణానికి దిగిందంటే.. ఇక రాజధానిని ఎవరు కదిలించలేరన్న ధీమా వచ్చేది. ఈ బ్యాంకుల ద్వారా అమరావతికి తమ మద్దతు సంపూర్ణ స్థాయిలో ఉందని కేంద్రం సంకేతాలు పంపింది. అయితే తుఫాను పుణ్యమా అని ఈ కార్యక్రమం వాయిదా పడింది.

అమరావతిలో రిజర్వు బ్యాంకు తో పాటు 12 ప్రధాన బ్యాంకుల కార్యాలయాల నిర్మాణం పనులను వేడుకగా ప్రారంభించి సరికొత్తగా సంకేతాలు పంపాలని చూసింది కేంద్ర ప్రభుత్వం. ఇది పూర్తిగా కేంద్రం ఆధీనంలో జరుగుతున్న కార్యక్రమం. కానీ అమరావతికి చంద్రబాబు సర్కార్ ఎనలేని ప్రాధాన్యమిస్తున్న దృష్ట్యా.. ఇప్పటికీ అమరావతిపై వైసీపీ విషం చిమ్ముతూనే ఉంది. దాని దూకుడుకు కళ్లెం వేయాలంటే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు గా ఉన్న బ్యాంకింగ్ వ్యవస్థలను ప్రారంభించి.. సరైన సమాధానం చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. గాని దానికి తీవ్ర తుఫాను అడ్డంకిగా నిలిచింది.

# కడపలో ఐటీ క్లస్టర్ పార్క్...

**కడప, అక్టోబరు 29 :**
ఏపీని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. అన్ని ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే కడపలో ఐటీ పార్కు ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. ఈ విషయాన్ని కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి వెల్లడించారు. కడపలో ఐటీ క్లస్టర్ పార్కు ఏర్పాటు కోసం ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని.. ఇప్పటికే భూమిని కూడా గుర్తించినట్లు మాధవిరెడ్డి తెలిపారు. గుర్తించిన భూమిలో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై స్థానిక కలెక్టర్‌ను ఆదేశించినట్లు వివరించారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే కంపెనీ లకు ప్రోత్సాహకాలు అందించడంతో పాటుగా పరిపాలనా పరమైన అనుమతులు కూడా వేగంగా మంజూరయ్యేలా చూస్తోంది. ఈ క్రమంలోనే ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకువస్తున్నాయి. దీంతో ఆర్థిక రాజధాని విశాఖపట్నం ఐటీ, ఏఐ హబ్‌గా రూపుదిద్దుకుంటోంది. అయితే ఇదే సమయంలో రాయలసీమ జిల్లాల్లో అభివృద్ధిపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్రమంలోనే వైఎస్సార్ కడప జిల్లాల ఐటీ క్లస్టర్ పార్కు ఏర్పాటుకు ప్రణాళికలు రచిస్తోంది. కడపలో ఈ ఐటీ క్లస్టర్ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రెడ్డెప్పగారి మాధవిరెడ్డి వెల్లడించారు. ప్రతిపాదిత ఐటీ క్లస్టర్ పార్కు ఏర్పాటుకు కావాల్సిన భూమిని జిల్లా యంత్రాంగం ఇప్పటికే గుర్తించిందని వివరించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తోందని మాధవి రెడ్డి వెల్లడించారు. ఇందులో భాగంగా విశాఖపట్నాన్ని ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో ఉన్నట్లు వివరించారు. అలాగే తిరుపతి. శ్రీసిటీ, కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్‌లను ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రాలుగా అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. కర్నూలు, అనంతపురం సహా మిగతా రాయలసీమ జిల్లాల్లో డిఫెన్స్ , సోలార్ ఎనర్జీ, డ్రోన్ టెక్నాలజీకు సంబంధించిన కంపెనీలు పెట్టుబడులు పెట్టనున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లి నియోజకవర్గంలోనూ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంద న్నారు. అలాగే రాష్ట్రంలో ఎంపిక చేసిన నియోజకవర్గాలలో ఐటీ పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే కడపలో ఐటీ పార్క్ ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం ప్రాథమికంగా అనుమతులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే మాధవి రెడ్డి వెల్లడించారు. ఐటీ కంపెనీలు, స్టార్టప్‌లు, ఎంటం ప్రెన్యూయర్లను ఆకర్షించి, ఈ ప్రాంతంలో ఐటీ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ (ఐటీఈ అండ్ సీ) విభాగం ఇప్పటికే కడప జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు తెలిపారు. కడపలో ఐటీ పార్కు ఏర్పాటు కోసం గుర్తించిన 10 ఎకరాల భూమిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అప్పగించాలని, ప్రతిపాదిత ఐటీ పార్క్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆదేశించినట్లు కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవిరెడ్డి వెల్లడించారు.

# బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీపై చెరో దారి



**విజయనగరం, అక్టోబరు 29 :**
నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్క్ కు రాజకీయ రంగు పులుముకుంటుంది. 48 రోజులుగా బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయొద్దు అంటూ రాజయ్యపేట మత్స్యకారులు తీవ్రస్థాయిలో ఆందోళన చేస్తుంటే పట్టించుకునే వారే కరువయ్యారు. ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా బతకడం కోసం మత్స్యకారులు బల్క్ డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా చేస్తున్న అలుపెరగని పోరాటానికి రాజకీయ పార్టీల మద్దతు కరువు అవుతోంది. అసలు నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కు ఏర్పాటులో రాజకీయ పార్టీల ప్రమేయం ఏంటి? రాజయ్యపేట పరిసరాల్లో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట సహా పరిసర గ్రామాల్లో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు శరవేగంగా జరుగుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఏపీఐఐసీ రాజయ్యపేటలో 453 ఎకరాల భూమిని సమీకరించింది. ఆ భూమిని ప్రస్తుతం నిర్మాణానికి ఇవ్వడంతో వేగంగా పనులు జరుగుతున్నాయి. భూములను తీసుకున్న సమయంలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తామని అధికారులు చెప్పలేదని, ఇతర పరిశ్రమల ఏర్పాటు మాత్రమే చేస్తామని చెప్పడంతో భూములు ఇచ్చామని, కానీ ఇప్పుడు ప్రాణాలు తీసే బల్క్ డ్రగ్ పార్క్ నిర్మాణం చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ 38 రోజులుగా రాజయ్యపేట గ్రామస్తులు ఆందోళన బాట పట్టారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో బల్క్ డ్రగ్ పార్క్ నిర్మాణానికి అంగీకారం. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో బల్క్ డ్రగ్ పార్క్ నిర్మాణానికి అంగీకారం తెలిపారు.. ప్రభుత్వ మారడంతో అధికారంలోకి వచ్చిన కూటమి బల్క్ డ్రగ్ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు పనులు కూడా వేగంగా జరిగేలాగా చర్యలు చేపట్టడంతో వివిధ సంస్థలు ముందుకొచ్చాయి. పరిశ్రమల స్థాపన జరుగుతుండడంతో అసలు విషయం బయటపడింది. ఇప్పటికే హెటిరో డ్రగ్ పరిశ్రమ వల్ల సముద్రంలో కాలుష్యం పెరిగిపోయి, మత్స్య సంపద పూర్తిగా నాశనం అయిపోవడంతో పాటు, సముద్ర తీరంలో ఉన్న మత్స్యకార గ్రామాల్లోని ప్రజలు ఊపిరితిత్తులు క్యాన్సర్ లాంటి వ్యాధులతో బాధపడుతూ ప్రాణాలు కోల్పోతున్నామని బల్క్ డ్రగ్ పార్క్ వద్దని ఆందోళన చేయడం మొదలుపెట్టారు. రాజయ్యపేట మత్స్యకారుల ఆందోళన ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం అనుమతులు. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం అన్ని అనుమతులు ఇవ్వడంతో పాటు ఫైల్స్ ని క్షణాల్లో క్లియర్ చేస్తుండడంతో వివిధ డ్రగ్ కంపెనీలు కార్యాలయాలతో పాటు పరిశ్రమల ఏర్పాటు కూడా చేసేస్తున్నాయి. పాయికరావుపేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆందోళన చేస్తున్న మత్స్యకారులతో మాట్లాడే ప్రయత్నం చేసిన విఫలమైంది. హోం మంత్రి వాహనాన్ని సైతం రాజయ్యపేట మత్స్యకారులు అడ్డుకున్నారు. అంతేకాకుండా జాతీయ రహదారిని నాలుగు గంటలకు పైగా దిగ్బంధించారు. జాతీయ రహదారి దిగ్బంధనం. ప్రభుత్వంతోపాటు పోలీసులు కూడా రాజయ్యపేట మత్స్యకారులు చేస్తున్న ఆందోళనను సీరియస్ గా తీసుకున్నారు . హోం మంత్రిని మత్స్యకారులు అడ్డుకున్న తర్వాత మళ్లీ మత్స్యకారులతో మాట్లాడే ప్రయత్నం చేయలేదు. జాతీయ రహదారిని దిగ్బంధించిన తర్వాత రాజయ్యపేట సహా 8 గ్రామాల్లో వేల మంది పోలీసులను కవాతు చేయిస్తూ మత్స్యకారులు భయం కలిగేలా చేస్తున్నారు అధికారులు. దీంతో మత్స్యకారులు చేస్తున్న బల్క్ డ్రగ్ పార్క్ వ్యతిరేక ఉద్యమం అధికార పార్టీ నుండి ప్రతిపక్షాల చేతుల్లోకి రోజురోజుకి వెళ్ళిపోతున్నట్లు కనిపిస్తుంది. ఆందోళనకు దిగి బీసీవై పార్టీ అద్యక్షుడు రామచంద్ర యాదవ్. బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్, కమ్యూనిస్టు పార్టీల నాయకులు రాజయ్యపేట వెళ్లే ప్రయత్నం చేసినప్పుడు, పోలీసులు అడ్డుకోవడంతో ఆ ఉద్యమంలోకి వైసీపీ ఎంటర్ అయింది. నర్సీపట్నం మెడికల్ కాలేజీని పరిశీలించడానికి వచ్చిన మాజీ సీఎం జగన్ ను కలిసిన రాజయ్యపేట మత్స్యకారులు బల్క్ డ్రగ్ పార్క్ ని వ్యతిరేకిస్తున్నామని తమకు మద్దతుగా ఉండాలని కోరడంతో జగన్ సూచనలతో వైసిపి బల్క్ డ్రగ్ పార్కు వ్యతిరేకంగా రాజయ్యపేట గ్రామస్తులు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపింది. ఛలో రాజయ్యపేటకు ఎలాంటి పర్మిషన్ లేదంటున్న పోలీసులు. వైసీపీ ఉత్తరాంధ్ర వైసీపీ నాయకులు చలో రాజయ్యపేటకు పిలుపును ఇవ్వడంతో బల్క్ డ్రగ్ పార్కు వ్యతిరేకంగా వైసిపి చేస్తున్న ఉద్యమం ఏ స్థాయిలో ముందుకు వెళ్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది%8%% మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ సహా ఉత్తరాంధ్రలోని కీలకమైన వైసీపీ నాయకులు ఛలో రాజయ్యపేట వెళ్లడానికి సిద్ధమయ్యారు. ఇప్పటికే పోలీసులు ఛలో రాజయ్యపేటకు ఎలాంటి పర్మిషన్ లేదు అని చెప్పడంతో వైసిపి నాయకులు ఏం చేస్తారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఉత్తరాంధ్రలో డిపాజిట్లు కోల్పోయిన వైసీపీ. ఇప్పటికే ఉత్తరాంధ్రలో దాదాపుగా గత గత ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయిన వైసీపీ రాజయ్యపేట బల్క్ డ్రగ్ పార్కును భుజాన వేసుకుని మద్దతుగా నిలబడి పోరాటం చేస్తే సముద్ర తీర ప్రాంతాల్లో నివాసం ఉండే మత్స్యకార వర్గాల మద్దతు కూడగట్టుకోవచ్చని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే వైసిపి చేలో రాజయ్యపేటకు పిలుపునిచ్చినట్లు అర్థమవుతుంది. వైసీపీ వేసిన ప్లాన్ మరికూటమి ప్రభుత్వం ఏ విధంగా ఎదుర్కొంటుందో వేచి చూడాలి.

# కునుకు లేకుండా చేస్తున్న నకిలీ మద్యం కేసు

**తిరుపతి, అక్టోబరు 29:**
ఎవరైనా తప్పు చేయకపోతే నిశ్చింతగా ఉంటారు. తమ తప్పు లేదనుకుంటే దాని గురించి మాట్లాడరు. అయితే ఒకవేళ తప్పు చేసి దొరికిపోతామన్న వారు మాత్రం సందడి చేస్తుంటారు. ఇప్పుడు అటువంటి పరిస్థితిని ఎదుర్కొంటున్నారు మాజీ మంత్రి జోగి రమేష్. నకిలీ మద్యం కుంభకోణంలో అసలు నిందితుడు అద్దేపల్లి జనార్ధన్ రావు మాజీ మంత్రి జోగి రమేష్ పేరు ప్రస్తావించిన నాటి నుంచి ఆయన చేస్తున్న హడావిడి అంతా కాదు. జోగి రమేష్ ప్రోత్సాహంతోనే తాము కల్తీ మద్యం తయారు చేసినట్లు అద్దేపల్లి జనార్ధన్ రావు స్పష్టం చేశారు. కానీ తనకు ఆయన ఎవరో తెలియదని బుకాయించారు జోగి రమేష్. కానీ అదే జనార్ధన్ రావుతో సన్నిహితంగా ఉన్న ఫోటోలు ఒక్కొక్కటి బయటకు రావడంతో జోగి రమేష్ లో ఆందోళన ప్రారంభం అయింది. అయితే ఇప్పుడు దేవుడి ఎదుట ప్రమాణాలతో బయట పడేందుకు జోగి రమేష్ ప్రయత్నిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నకిలీ మద్యం డంప్ వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ నేతృత్వంలోనే ఎక్సైజ్ శాఖ అక్కడ డంపును పట్టుకుంది. దాంతో తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జ్ సంబంధం ఉందన్న ఆరోపణలు వచ్చిన గంటల వ్యవధిలోనే హై కమాండ్ ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. ఆ మరుసటి రోజు ఇబ్రహీంపట్నంలో సాక్షి మీడియా వేదికగా చేసుకుని నకిలీ మద్యం డంపును బయట ప్రపంచానికి చూపించారు జోగి రమేష్. అయితే అదంతా ఒక వ్యూహం ప్రకారం చేసిందంటూ నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు బయట పెట్టడంతో ట్విస్ట్ మొదలైంది. అప్పటినుంచి జోగి రమేష్ హడావిడి ప్రారంభం అయింది. తనకు సన్నిహితుడు అద్దేపల్లి జనార్ధన్ రావు అని జోగి రమేష్ మరిచిపోయారు. తిరిగి ఆయన ఎవరు అంటూ ప్రశ్నించారు. తంబళ్లపల్లె కల్తీ మద్యం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న జనార్ధన్ రావు డంపు బయటపడే సరికి ఆఫ్రికాలో ఉన్నారు. అయితే తన పేరు బయట పెట్టడాన్ని సహించుకోలేక ఆయన తనకు తాను లొంగిపోయేందుకు వచ్చారు. గన్నవరం ఎయిర్పోర్ట్ లో ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే కల్తీ మద్యం తనతో తయారు చేయించి.. ఇప్పుడు వారు పక్కకు తప్పుకొని తనను కేసుల్లో ఇరికించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు జనార్ధన్ రావు. ఒక సెల్ఫీ వీడియో కూడా విడుదల చేశారు. వైసీపీ హయాంలో జోగి రమేష్ ప్రోత్సాహంతో ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం చేసిన విషయాన్ని కూడా వెల్లడించారు. ఇప్పుడు కూడా తంబళ్లపల్లెలో మద్యం తయారు చేయించి.. చంద్రబాబుతో పాటు లోకేష్ కు చెడ్డ పేరు తేవాలన్నదే ప్లాన్ అని బయటకు వెల్లడించారు అద్దేపల్లి జనార్ధన్ రావు. ఈ కేసులో ఇప్పుడు ప్రధాన నిందితుడిగా మాజీ మంత్రి జోగి రమేష్ మారిపోయే అవకాశం ఉంది.

# 48 వేల మందితో శృంగారం

**న్యూయార్క్ , అక్టోబరు 29**

ఒక ప్రముఖ హాలీవుడ్ హీరో ఆ ధైర్యం చేసాడు. ఆయన మరెవరో కాదు, చార్లీ షీన్. హాలీవుడ్ లో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో హీరో గా, క్యారక్టర్ ఆర్టిస్ట్ గా, విలన్ గా నటించి, ఎవర్ గ్రీన్ స్టార్ గా పేరు తెచ్చుకున్న ఈ నటుడు రీసెంట్ గా 'ఇంపల్సివ్' సంస్థ నిర్వహించిన పోడ్ క్యాస్ట్ లో తానూ 48 వేల మంది మహిళలతో శృగారం చేసానని చెప్పుకొచ్చాడుతన శరీరం లో ప్రవహించేది మనిషి రక్తం కాదని, టైగర్ బ్లడ్ అని, యువకుడిగా ఉన్నప్పుడు తన దూకుడుని ఎవ్వరూ తట్టుకోలేకపోయేవారని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చాడు. ఆరోజుల్లో నేను చేసే ఈ పని గురించి పెద్దగా ఆలోచించలేదని, అప్పటికి తనకు అంత పరిణీతి చెందిన వయస్సు కూడా కాదని, నేను తీసుకునే నిర్ణయాలకు ఎవ్వరూ అడ్డు చెప్పే సాహసం చేసేవాళ్ళు కాదని ఆయన చెప్పుకొచ్చాడు. నిజంగా ఒక మనిషికి అంత మందితో శృంగారం చేసే శక్తి ఉంటుందా?, దైవ సమానులకు కూడా ఇలా చేసారని మనం పురాణాల్లో కూడా చదువుకోలేదు. కచ్చితంగా ఇతను అటెన్షన్ పిచ్చి తోనే ఇలా మాట్లాడి ఉంటాడని సోషల్ మీడియా లో నెటిజెన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# అద్దెకు పాకిస్తాన్ సైన్యం...

**లాహోర్, అక్టోబరు 29**

ఆర్థికంగా సంక్షోభంలో కూరుకుపోయిన దాయాది దేశం పాకిస్తాన్.. ఇప్పుడు కొత్త వ్యాపారం మొదలు పెట్టింది. ఇప్పటికే ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్, ప్రధాని షెహబాజ్ షరీఫ్ తమ దేశంలోని రేర్ ఎర్త్ మినరల్స్ పట్టుకుని విదేశాల్లో పర్యటిస్తున్నారు. అమెరికాతో ఒప్పందం కూడా చేసుకున్నారు. ఇక ఇప్పుడు సైన్యంతో మునీర్ పత్తేపారం మొదలు పెట్టారు. తమ సైన్యాన్ని కూడా డబ్బున్న దేశాలకు అద్దెకు ఇచ్చి సొమ్ము చేసుకోవాలని చూస్తున్నాడు. ఈ క్రమంలోనే ఇటీవల పాకిస్తాన్-సౌదీ అరేబియా రక్షణ ఒప్పందం అంతర్జాతీయ వేదికల్లో చర్చకు దారితీసింది. పైకి ఇది పరస్పర భద్రతా కూటమిలా కనిపించినా, అంతర్గతంగా ఇది సైన్య అద్దె ఒప్పందంగా మారిపోయిందని వ్యూహ నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రకారం, పాక్ సుమారు మారింది. 25 వేల మంది సైనికులను సౌదీ భూభాగానికి పంపాలనుకుంటోంది. ఇదిలా చేయడానికి ప్రతిగా సౌదీ, పాకిస్తాన్‌కు 88 వేల కోట్ల పాకిస్తాన్ రూపాయలు చెల్లించనుంది. పాకిస్తాన్ ప్రస్తుతం అత్యంత క్లిష్టమైన ఆర్థిక పరిస్థితిలో ఉంది. ఐఎంఎఫ్ సహాయ ప్యాకేజీలతో కూడా వృద్ధి సాధ్యం కాలేదు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఖజానా ఖాళీ అయిపోవడం, అంతర్జాతీయ రుణదాతల ఒత్తిడి వలన, ఇస్లామాబాద్ 'సైన్యాన్ని ఆదాయ వనరుగా' ఉపయోగించుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఒకప్పుడు సైన్యాన్ని దేశ రక్షణ కోసం ఉపయోగించిన పాక్, ఇప్పుడు ఆర్థిక ఆదాయానికి సైనికులను ప్రత్యేక కాంట్రాక్టు విభాగాల్లా వాడబోతుంది. ఇది ప్రపంచ రక్షణ చరిత్రలో కొత్త ఉదాహరణగా చెప్పవచ్చు. సౌదీ అరేబియా ఈ ఒప్పందం ద్వారా తన భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని చూస్తోంది. ఇరాన్ ఉద్రిక్తతలు, యెమెన్ సరిహద్దు ఘర్షణలు, హజ్ సీజన్ భద్రత వంటి సందర్భాల్లో అనుభవజ్ఞులైన పాక్ సైన్యం అవసరమవుతుంది. తద్వారా సౌదీకి స్వీయ రక్షణ శక్తిని పెంచుకోవడమే కాకుండా, అంతర్గత భద్రతను కూడా పాక్ మద్దతుతో బలోపేతం చేసుకోవాలనుకుంటోంది. పాక్ ప్రభుత్వానికి ఈ ఒప్పందం ద్వారా తాత్కాలిక ఆర్థిక ఊతం లభించినా, దీర్ఘకాల వ్యూహాత్మక పరువు నష్టం కలుగుతుందనే అభిప్రాయం వ్యాపిస్తోంది. సైన్యాన్ని అద్దెకు ఇవ్వడం జాతీయ రక్షణ భావాన్ని బలహీనపరుస్తుంది. విదేశీ యుద్ధాల్లో పాల్గొన్నప్పుడు పాక్ అంతర్జాతీయ నిష్పాక్షికత కోల్పోతుంది. సౌదీ-ఇరాన్ సంబంధాలు మళ్లీ ఉద్రిక్తమైతే పాక్ సైన్యం ఇరుక్కుపోవచ్చు. ఇదంతా చూస్తుంటే పాక్‌ను ఓ రక్షణ కాంట్రాక్టర్ దేశంగా మలచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 1980 లలో సోవియట్-ఆఫ్ఘాన్ యుద్ధం సమయంలో కూడా పాక్, అమెరికా సూచనలతో మత ఉగ్రవాదులకు శిక్షణ కేంద్రంగా మారింది. ఇప్పుడు అదే దేశం మరోసారి విదేశీ యుద్ధాల కోసం సైన్యాన్ని అద్దెకు పెట్టడం అది ఎంతవరకు బయట పడగలదన్న ప్రశ్నను తెస్తోంది. సౌదీతో జరిగిన ఈ రక్షణ ఒప్పందం పాకిస్తాన్ ఆర్థిక పునరుద్ధరణకు తాత్కాలిక ఉపశమనం ఇస్తుందేమో కానీ, దీని భద్రతా స్వతంత్రతను ప్రశ్నించే దశకు తీసుకువెళ్తుంది. సైనిక బలం ఒక దేశ ఆస్తి, కానీ దానిని "అద్దె వ్యవస్థ"గా మార్చడం అంతర్జాతీయ స్థాయిలో పాక్ ప్రతిష్టను దెబ్బతీసే అవకాశం ఉంది.



# రేవంత్ రెడ్డిపై ఆర్టీఐ ఆయుధం



**హైదరాబాద్, అక్టోబరు 29**

తెలంగాణ రాష్ట్రంలో మంత్రుల మధ్య వివాదాలు రోజుకో తీరుగా మారుతున్నాయి. ఓ మంత్రి తన సహచర మంత్రిని దున్నపోతు అని ఇటీవల విమర్శించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆయన ఇంటికి వెళ్లి క్షమాపణ కూడా చెప్పిన విషయం తెలిసిందే. దానిని మర్చిపోకముందే ఇద్దరు మంత్రుల మధ్య కాంట్రాక్టుల విషయంలో వివాదాలు జరిగాయి. ఈ నేపథ్యంలోనే ఓ మంత్రి ఓ ఎస్ డి ని పోలీసులు అదుపులోకి తీసుకోవడానికి వచ్చారు. అది కాస్త వివాదంగా మారింది. పైగా ఆ మంత్రి కుమార్తె తెరమీదకి వచ్చి అడ్డగోలుగా విమర్శలు చేసింది. ఏకంగా ముఖ్యమంత్రిని ఉద్దేశించి తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసింది. ఓ సిమెంట్ కంపెనీలో వాటాల విషయంలో గొడవలు కూడా జరిగాయని.. తుపాకీ ఎక్కుపెట్టి బెదిరించారని ఆ మంత్రి కుమార్తె సంచలన ఆరోపణలు చేసింది. ఈ పరిణామాలు సహజంగానే ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి కల్పించుకొని ఆ మంత్రితో ముఖ్యమంత్రికి క్షమాపణ కూడా చెప్పించారు. ఇదంతా జరిపిన తర్వాత ఇప్పుడు మరొక విషయం వెలుగులోకి వచ్చింది. గులాబీ పార్టీ అనుబంధ సోషల్ మీడియా గ్రూపులలో.. సోషల్ మీడియా హ్యాండిల్స్ లో దీని గురించి విపరీతంగా ప్రచారం నడుస్తోంది. ఈ ప్రకారం ఓ మంత్రి ఆర్టిఐ అస్త్రాన్ని ఉపయోగించుకుంటున్నారు. తన అనుచరులతో ఆర్టిఐ ద్వారా ప్రభుత్వంలో జరుగుతున్న కేటాయింపులు.. నిధుల ఖర్చు.. ఇతర వ్యవహారాల గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా కెసిఆర్ ప్రభుత్వంలో భూముల కేటాయింపు.. పెట్టిన ఖర్చు.. ఇతర వ్యవహారాల గురించి తెలుసుకుంటున్నట్టు సమాచారం. మంత్రి అనుచరులు భారీగా ఆర్టిఐ దరఖాస్తులు చేస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. తన శాఖ నుంచి మొదలు పెడితే ముఖ్యమంత్రి పర్యవేక్షించే శాఖల వరకు వీటిని కూడా మంత్రి వదిలిపెట్టడం లేదని సమాచారం. అయితే కొన్ని శాఖల సిబ్బంది వివరాలు సక్రమంగా ఇవ్వకపోవడంతో మంత్రి స్వయంగా వారికి ఫోన్ చేసి.. వివరాలు ఇవ్వకపోతే మందలిస్తున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి కెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై అసలు విషయాలు తెలుసుకోవడానికి ఆ మంత్రి ఆర్టిఐ దరఖాస్తులు చేయిస్తుంటే.. గులాబీ మీడియా మాత్రం మరో విధంగా దీనిని డైవర్ట్ చేస్తోంది. తెలంగాణ మంత్రివర్గంలో మరో ముసలం మొదలైందని.. అందువల్లే ఇలాంటి పనిని ఆ మంత్రి చేస్తున్నారని ఆరోపించడం మొదలుపెట్టింది. సహజంగానే కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఈ విషయంలో నిశ్శబ్దాన్ని పాటిస్తోంది. ఇన్ని జరుగుతున్నాకూడా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నిశ్శబ్దంగా ఉండడం పట్ల ప్రజల్లో రకరకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# 18 వందల కోట్ల నుంచి 15 కోట్లకు...

## పడిపోయిన గులాబీ విరాళాలు



**హైదరాబాద్, అక్టోబరు 29**

బెంగాల్లో మమతకు.. తమిళనాడులో స్టాలిన్ కు, ఏపీలో చంద్రబాబుకు.. అంతకుముందు జగన్మోహన్ రెడ్డికి ఎవరికీ చేతకాలేదు. వాళ్ల వల్ల కాలేదు.. వాస్తవానికి కుటుంబ పార్టీలలో.. కనివిని ఎరుగని స్థాయిలో ట్రెండ్ సృష్టించారు కేసీఆర్. అధికారంలో ఉన్నప్పుడు తన పార్టీని ఏకంగా జాతీయస్థాయిలో నిలబెట్టాలని ప్రయత్నం చేశాడు. గాలి మోటార్ లో దేశ మొత్తం తిరిగాడు. అసలు ప్రతిపక్ష కూటమికి తానే ఫండింగ్ చేస్తానని చెప్పాడు. అటువంటి కెసిఆర్ ఇప్పుడు ఫామ్ హౌస్ కు పరిమిత మయ్యాడు. బిడ్డను పార్టీ నుంచి బయటికి పంపించాడు. అసెంబ్లీ ఎన్నికల్లో దారుణమైన ఫలితాలు.. పార్లమెంట్ ఎన్నికలు 0 ఫలితాలు.. అంతే ఇప్పుడు కారు పార్టీని దేకే వాడు లేడు. ఈ మాట అంటున్నది మేం కాదు. ఎన్నికల సంఘానికి స్వయంగా భారత రాష్ట్ర సమితి ఇచ్చిన రిపోర్టు. 2023 -2024 కాలానికి భారత రాష్ట్ర సమితికి ఏకంగా 580.52 కోట్లు విరాళాల రూపంలో వచ్చాయి.. ఇందులో ఎలక్టోరల్ బాండ్ల ద్వారానే భారత రాష్ట్ర సమితికి 495.52 కోట్లు వచ్చాయి. ఇందులో ప్రడెంట్ ఎలక్టోరల్ ట్రస్టు ద్వారా ఏకంగా 85 కోట్లు లభించాయి. 2022 -23 సంవత్సరానికి సంబంధించి భారత రాష్ట్ర సమితికి 683.06 కోట్లు వచ్చాయి. ఇందులో బాండ్ల రూపంలో 529 కోట్లు, ఎలక్టోరల్ ట్రస్ట్ నుంచి 90 కోట్లు.. వివిధ వ్యక్తుల నుంచి 64.3 కోట్లు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు.. పార్లమెంట్ ఎన్నికల్లో 0 ఫలితాలు రావడంతో కారు పార్టీ పరిస్థితి దారుణంగా మారిపోయింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత వచ్చిన ఉప ఎన్నికలో కారు పార్టీ దారుణంగా బోల్తా పడింది. దీనికి తోడు ఆ పార్టీ నుంచి కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత వెళ్లిపోయింది. ఈ క్రమంలో ఆ పార్టీని పెద్దగా పట్టించుకునే వారు లేకుండా పోయారు. 2024 -25 లో పార్టీకి 15,09,08,141 మాత్రమే వచ్చాయని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.. ఇప్పుడు గులాబీ పార్టీ అధికారంలో లేకపోవడంతో.. కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదు. అజ్ఞాత వ్యక్తులు విరాళాలు ప్రకటించడం లేదు.. రాజ్యసభ సభ్యత్వం పొందిన వారు.. ఇంకా అనేక రకాల మేళ్ళు పొందినవారు పార్టీని పట్టించుకోవడం లేదు. అందువల్లే గులాబీ పార్టీకి విరాళాలు ఏకంగా 97 శాతానికి పడిపోయాయి. గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విరాళాలు ఇవ్వడానికి కాంట్రాక్టర్లు పోటీపడ్డారు.

నాయకులు కూడా పోటీపడ్డారు. దీంతో తిరుమల తిరుపతి దేవస్థానం హుండీ మాదిరిగా భారత రాష్ట్ర సమితి అధికారిక ఖాతా నిండుగా ఉండేది. నిత్యం డబ్బులు రాకతో కళ కళలాడుతూ కనిపించేది. ఇప్పుడు అధికారం పోయిన తర్వాత కెసిఆర్ వ్యవసాయ క్షేత్రానికి పరిమితమయ్యారు. పార్టీ మొత్తం కేటీఆర్ చేతుల్లోకి వెళ్లిపోయింది. కల్వకుంట్ల కవిత బయటికి వెళ్లిపోయింది. ఒకవేళ ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ పార్టీకి సానుకూల ఫలితం రాకపోతే పరిస్థితి మరో విధంగా ఉంటుంది.

# జనగామలో పగటి వేషగాళ్లు

## కోతుల కట్టడికి చింపాంజీలు



**వరంగల్ అక్టోబరు 29**

కోతుల బెడద నుండి విముక్తి కోసం మున్సిపల్ అధికారులు మెదడుకు పదును పెడుతున్నారు..ఇంతకు మించిన మార్గం లేదని సరికొత్త ఆలోచనలతో కోతులను భయపెట్టి తరిమేందుకు వింత వింత వేషాలు వేయాల్సి వస్తుంది..ఈ మున్సిపల్ అధికారులు ప్రత్యేకంగా కోతులను తరిమేసేందుకు సిబ్బందిని నియమించి వారికి చింపాంజీ వేషం వేసి పట్టణమంతా తిప్పుతున్నారు.. చింపాంజీ వేషధారణతో కోతులను తరిమేసి తాత్కాలిక ఉపశమనం పొందుతున్నారు.. మున్సిపల్ సిబ్బంది పగటి వేషాలు, చింపాంజీ వేషధారణ అక్కడ పట్టణమంతా హాట్ టాపిక్ గా మారింది.. ఇప్పటివరకు మనుషులను భయపెట్టే చింపాంజీలని మాత్రమే చూశాం.. కానీ ఇక్కడ మాత్రం కోతులను భయపెట్టేందుకు మున్సిపల్ సిబ్బంది పగటివేషాలు వేయాల్సి వచ్చింది.. చింపాంజీ మాస్కుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి మాస్కులు ధరించాల్సిన దుస్థితి ఏర్పడింది.. చింపాంజీ వేషాలు వేసుకున్న జనగామ మున్సిపల్ సిబ్బంది కోతులను పరుగులు పెట్టిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు నానా తంటాలు పడుతున్నారు. జనగామ పట్టణం చుట్టూ గుట్టలు ఎక్కువగా ఉండటంతో కోతుల బెడద విపరీతంగా పెరిగిపోయింది. వేలాది కోతులు పట్టణ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.. ఇళ్లలోకి చొరబడి రక్కి గాయపరుస్తున్నాయి.. ఒంటరిగా తిరగలేని పరిస్థితి నెలకొంది.. ఈ నేపథ్యంలో ప్రజల నుండి ఫిర్యాదులు వెల్లువెత్తాయి.. కోతుల నుండి మా ప్రాణాలు కాపాడండి మొర్రో అని వేడుకుంటున్నారు.. వానరసేనల దాడుల నుండి ప్రజల ప్రాణాలను రక్షించేందుకు జనగామ మున్సిపల్ శాఖ అధికారులు ఇంతకు మించిన మార్గం కనిపించలేదు.. వినూత్న ప్రయోగం సత్ఫలితాలను ఇస్తుంది.. మున్సిపల్ కమిషనర్ కు వచ్చిన ఆలోచనతో కోతులను భయపెట్టేందుకు చింపాంజీ రూపంలో సిబ్బందికి వేషాలు వేయించారు.. ప్రత్యేకంగా నిధులు వెచ్చించి చింపాంజీ మాస్క్ లు తెప్పించారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ కార్మికులు ఇలా చింపాంజీ వేషాలు ధరించి కోతులను పరుగులు పెట్టిస్తున్నారు.. ఎక్కువగా కోతులు సంచరించే బతుకమ్మ కుంటతో పాటు, అన్ని కాలనీలో ఇలా చింపాంజీ వేషాలు ధరించి కోతుల వెంట పడుతున్నారు. చివరకు మున్సిపల్ అధికారుల ప్రయత్నం ఫలించింది.. చింపాంజీ వేషధారణలో సిబ్బంది పరుగులు పెడుతూ.. కోతులను హడలెత్తిపోయేలా చేస్తున్నాయి.. చింపాంజీ వేషధారణలో మున్సిపల్ సిబ్బంది చేస్తున్న హావభావాలు.. చేష్టలు చూసి భయంతో కోతులు తుర్రుమని పారిపోతున్నాయి.. సిబ్బందికి వేషాలు ధరించడం కాస్త ఇబ్బందిగా ఉన్న కోతుల నుండి ప్రజలకు విముక్తి లభించడంతో అధికారులు సిబ్బంది అంతా ఊపిరి పీల్చుకున్నారు..

# కాంగ్రెస్ రివర్స్ పాలసీ..

## భూముల వేలం వేస్తే తప్ప ప్రభుత్వం నడవదా?



**హైదరాబాద్, అక్టోబరు 29**

తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కోకాపేట నియోపొలిస్ స్థలాలను బీఆర్ఎస్ ప్రభుత్వం వేలం వేసినప్పుడు వ్యతిరేకించారు. బావి అవసరాలకు స్థలాలు ఉంచకుండా ఇష్టం వచ్చినట్లుగా వేలం వేయడం ఏమిటని ఆదోళనలు చేశారు. హైకోర్టుకు కూడా వెళ్లారు. తాము వచ్చాక ల్యాండ్ ఆక్షన్స్ రద్దు చేస్తామని కూడా హెచ్చరించారు. కానీ సీఎంగా రేవంత్ బాధ్యతలు చేపట్టిన భూముల వేలం మరింత ఊపందుకుంది. ప్రభుత్వానికి అసరమైన నిధులు భూముల ద్వారానే వస్తాయని అనుకుంటున్నారు. తెలంగాణలో అత్యంత ఖరీదైన భూముల్ని వేలం వేయకూడదన్నది రేవంత్రెడ్డి పాలసీ. కానీ అది ప్రతిపక్ష నేతగా ఉన్నపుడే. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా బీఆర్ఎస్ ప్రభుత్వం భూములు అమ్ముతోందని..ఆ భూముల్లో హైరైజ్ భవనాలకు అనుమతులు ఇచ్చి అధికార దుర్వినియోగం, పర్యావరణ నిబంధనలు ఉల్లంఘన చేస్తోందని తీవ్రంగా విమర్శించేవారు. ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్.. అంటే.. అపార్టుమెంట్లు ఎన్ని అంతస్తులు ఉండాలన్న దానిపై నియంత్రణ లేకపోవడం పైనా రేవంత్ విమర్శలు గుప్పించేవారు. హైరైజ్ అపార్ట్‌మెంట్లు "పర్యావరణ వ్యవస్థ, మౌలిక సదుపాయాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి." అనే అభిప్రాయంతో ఉండేవారు. "3,000 చదరపు గజాల టవర్‌లో 500 కార్లు, 1,000 బైక్‌లు ఉంటాయి. ఇవన్నీ రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌కు ఏమవుతుంది?" అని ఓ టీవీ చానల్ తో చెప్పిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. సాధారణంగా ముఖ్యమంత్రి కాక ముందు రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలపై అవగాహన ఉన్న వారు.. భూముల అమ్మకాన్ని పరిమితం చేస్తారని.. ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ పరిమితులు పెట్టి హైరైజ్‌లపై పరిమితులు విధిస్తారని అనుకున్నారు. కొన్నాళ్లు హై రైజ్‌లకు అనుమతులు ఇవ్వకపోవడంతో అదే జరుగుతుందని అనుకున్నారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. భూముల వేలం చురుగ్గా సాగుతోంది. అత్యధిక ఫ్లోర్లు ఉన్న అపార్టుమెంట్లకు అనుమతులు ఇస్తున్నారు. రాయదుర్గంలో భూమల వేలంలో ఎకరానికి రూ. 177కోట్ల చొప్పున వచ్చాయి. గతంలో నియోపొలిస్‌లో రూ. వంద కోట్లకు అమ్ముడు అయితే రేవంత్ విమర్శలు చేశారు. కానీ ఇలా అమ్ముడు కావడం రికార్డు అని కాంగ్రెస్ ప్రభుత్వ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. రాయదుర్గంలో లభించిన ఆదాయంతో తెలంగాణ ప్రభుత్వం మరింత ఉత్సాహంగా ఇతర భూమలను వేలం వేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అత్యంత ఖరీదైన భూములుగా మారిన కోకాపేట నియోపొలిస్ ప్రాంతంలో ఉన్న 25 ఎకరాలను వేలం వేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ వేలం ద్వారా ప్రభుత్వ ఖజనాకు సుమారు రూ. 3,000 కోట్ల ఆదాయం సమకూర్చాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాంతంలో గత ప్రభుత్వం రెండు దశల్లో ఇక్కడి భూములను వేలం వేసింది. అప్పట్లో రూ. 5,300 కోట్లు వచ్చాయి. ఈ వేలం ఫేజ్-3గా జరగనుంది. నవంబర్ మొదటి వారంలో లేదా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల తర్వాత నోటిఫికేషన్ జారీ చేయనుంది. అనుకున్న ప్రకారం జరిగితే, నవంబర్ చివరి వారంలో ఈ-వేలం ప్రక్రియ పూర్తవుతుంది. కంచ గచ్చిబౌలి ల్యాండ్స్ వేలం విషయంలో రేగిన దుమార సంగతి అందరికీ తెలుసు. మరో వైపు చాలా కొద్ది ప్రదేశంలో అత్యంత ఎత్తున నిర్మించే ఆకాశహర్మ్యాలకు గత ప్రభుత్వంలో కంటే ఎక్కువగా అనుమతులు ఇస్తున్నారు. నేషనల్ బిల్డింగ్ కోడ్ ప్రకారం, ఎకరానికి 30 నుంచి 100 నివాస యూనిట్లు మాత్రమే అనుమతించవచ్చు. మహానగరాల్లో 200 వరకు అనుమతిస్తారు. కానీ హైదరాబాద్‌లో ఏడున్నర ఎకరాల్లో 3,500 యూనిట్లు నిర్మిస్తున్నారు. హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నియోపోలిస్ ప్రాంతాల్లో ఒక కిలోమీటరులో 60కి పైగా టవర్లు నిర్మిస్తున్నారు. ఇందులో వేల కొద్దీ ఫ్లాట్లు ఉంటున్నాయి. ఈ కారణంగా ట్రాఫిక్ ఉదయం, సాయంత్రం 2-3 కిలోమీటర్ల దూరానికి అరగంట నుంచి గంట సమయం పడుతోంది. తాగునీరు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలపై విపరీత ఒత్తిడి పెరిగిందన్న నివేదికలు ఉన్నాయి. అయితే అత్యధిక ఆదాయం వస్తోందని ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. ఇటీవలి కాలంలో హెచ్ఎండీతో పాటు, తెలంగాణ హౌసింగ్ బోర్డు ఎక్కడ ఖాళీ స్థలాలు ఉంటే అక్కడ వేలం వేసేందుకు వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. కొన్ని చోట్ల అత్యాశకుపోయి అత్యధిక ధర నిర్ణయించడంతో ఒక్క ప్లాట్ కూడా అమ్ముడుకాని సందర్భాలు ఉన్నాయి. అయినా ప్రభుత్వం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ప్రభుత్వ పథకాలు అమలు చేయాలంటే.. భూముల అమ్మకం తప్పదని.. హై రైజ్ భవనాలను ప్రోత్సహించక తప్పదని అనుకుంటున్నారు. కానీ ముఖ్యమంత్రి అధికారంలోకి రాక ముందు చెప్పిన మాటలకు..ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలకు పొంతన లేకపోవడం ప్రజల్ని ఆశ్చర్య పరుస్తోంది.

# సినిమా

# కే ర్యాంప్ నుండి ఓనమ్ వీడియో సాంగ్ విడుదల.. ఫ్యాన్స్ ఫుల్ ఖుష్

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం మరోసారి తన సత్తా చాటుకున్నారు. విభిన్నమైన కథలు, రియలిస్టిక్ ఎమోషన్స్‌తో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న ఆయన తాజా చిత్రం 'కే ర్యాంప్ బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించింది. కొత్త కాన్సెప్ట్, ఎనర్జిటిక్ ప్రెజెంటేషన్, రిచ్ టెక్నికల్ వర్క్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ అన్ని ఏరియాల్లో ఈ సినిమా కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. యువ దర్శకుడు జైన్స్ నాని తెరకెక్కించిన ఈ సినిమా యాక్షన్, కామెడీ, ఫ్యామిలీ ఎమోషన్‌ల మేళవింపుగా సాగింది. కిరణ్ అబ్బవరం ఎనర్జీతో కూడిన నటన, యుక్తి తారేజ్ గ్లామర్, నటన ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. నరేష్, సాయికుమార్, వెన్నెల కిషోర్ తదితరుల ప్రెజెన్స్ సినిమాకు మరింత బలం చేకూర్చింది. 'కే ర్యాంప్' కథ ఫ్యాషన్, కాంపిటీషన్, యూత్ డ్రీమ్స్ చుట్టూ తిరుగుతుండటం సినిమాకు తాజాదనాన్ని తీసుకువచ్చింది. హాస్య మూవీస్, రుద్రాన్ష్ సెల్యూలాయిడ్స్ బ్యానర్లపై రాజేష్ దండా, బాలాజీ గుత్తా, శివాజీ బొమ్మక్ సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమా సుమారు రూ. 4 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కింది. విజువల్స్, మ్యూజిక్, ఎడిటింగ్ %–% అన్ని విభాగాల్లోనూ సినిమా రిచ్ లుక్‌తో ఆకట్టుకుంది. రిలీజ్‌కి ముందు నుంచే బజ్ సృష్టించిన 'కే ర్యాంప్' థియేట్రికల్ బిజినెస్ రూ. 8 కోట్లకు పైగా జరిగింది. బ్రేక్ ఈవెన్ కోసం రూ. 9 కోట్ల షేర్ (సుమారు రూ. 18 కోట్ల గ్రాస్) సాధించాల్సి ఉంది. నిర్మాతల ప్రకారం, సినిమా కేవలం మూడు రోజుల్లోనే రూ. 17.5 కోట్ల గ్రాస్ సాధించి బ్రేక్ ఈవెన్ చేరుకుంది. వారం రోజుల్లో రూ. 28 కోట్ల వరల్డ్‌వైడ్ గ్రాస్ సాధించింది. ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం, సినిమా కనీసం రూ. 12%–%14 కోట్ల లాభం అందుకుంది. కిరణ్ అబ్బవరం–యుక్తి తరేజా జంటగా నటించిన కామెడీ ఎంటర్ టైనర్ కే- ర్యాంప్ ఈ నెల 18న విడుదలైంది . సక్సెస్ ఫుల్ గా మొదటి వారం థియేట్రికల్ రన్ పూర్తిచేసుకొని.. ఇటీవలే రెండో వారంలోకి అడుగుపెట్టింది. అయితే తాజాగా ఈ మూవీలోని 'ఓనమ్' ఫుల్ సాంగ్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్. కాలేజీలో 'ఓనమ్' వేడుకల నేపథ్యంలో సాగే ఈ పాట చాలా కలర్ ఫుల్ గా ఉండగా, ఇందులో కిరణ్, యుక్తి కాస్ట్యూమ్స్, డాన్స్ స్టెప్పులు అలరించాయి.



## చైనా పీస్ నుంచి ఇదేంటో జేమ్స్‌బాండ్ సాంగ్ రిలీజ్




నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాథ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా చైనా పీస్. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘు బాబు, రంగస్థలం మహేశ్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. యూనిక్ కాన్సెప్ట్, ప్రజెంటేషన్, యాక్షన్, థ్రిల్, హ్యూమర్ ఎలిమెంట్స్‌తో వచ్చిన టీజర్ ఈ సినిమాపై అంచనాలను క్రియేట్ చేసింది. ఈ క్రమంలో తాజాగా ఈ సినిమా నుంచి ఇదేంటో జేమ్స్‌బాండ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. కార్తిక్ రోడ్రిగ్జ్ ఈ సాంగ్‌ను ఎనర్జిటిక్‌గా కంపోజ్ చేశారు. స్ఫూర్తి జితేందర్, హారిక నారాయణ్ వోకల్స్ ఆకట్టుకున్నాయి. దినేశ్ కాకర్ల లిరిక్స్ కాన్సెప్ట్‌ను చాలా ఫన్‌ఫుల్‌గా ప్రజెంట్ చేశారు. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

## ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మూడో తరం.. వారసత్వం నిలబెట్టేదెవరు?



టాలీవుడ్ ఇండస్ట్రీలో ఘట్టమనేని కుటుంబానికి ఒక ప్రత్యేక స్థానం ఉందన్న విషయం తెలిసిందే. సూపర్‌స్టార్ కృష్ణతో మొదలైన ఈ వారసత్వాన్ని దివంగత నటుడు మహేశ్ బాబు అన్న రమేష్ బాబుతో పాటు, మహేశ్ బాబు, సుధీర్ బాబు, మంజుల వంటి రెండో తరం విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఇప్పుడు ఈ కుటుంబం నుంచి మూడో తరం సినీ రంగంలోకి అడుగు పెట్టేందుకు సిద్ధమవుతోంది. తాజాగా మంజుల కుమార్తె.. మహేశ్ బాబు మేనకోడలు జాహ్నవి హీరోయిన్‌గా టాలీవుడ్‌లోకి పరిచయం కాబోతున్నట్లు మంజుల సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రకటన అనంతరం ఘట్టమనేని ఫ్యామిలీ ప్రస్తుతం హాట్ టాపిక్‌గా నిలిచింది. ఎందుకంటే.. భవిష్యత్‌లో ఘట్టమనేని ఫ్యామిలీ నుంచే అర డజన్ యువతరం వెండితెర మీదకి రాబోతుంది. ఇందులో మహేశ్ బాబు కుమారుడితో పాటు ఇతర నటీనటులు పిల్లలు ఉన్నారు. అయితే వారేవరు అనేది చూసుకుంటే. మహేశ్ బాబు కుమారుడు గౌతమ్ ఘట్టమనేని విషయానికి వస్తే.. గౌతమ్ ఇప్పటికే నటనలో శిక్షణ తీసుకుంటున్నాడు. సినీ అకాడమీలో ట్రైనింగ్ పొందుతూ అరంగేట్రానికి సన్నద్ధమవుతున్నాడు. మహేశ్ బాబు అక్క మంజుల కుమార్తె జాహ్నవి త్వరలో హీరోయిన్‌గా పరిచయం కాబోతోంది. మహేశ్ బాబు అన్న రమేశ్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని త్వరలోనే చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమవుతుండగా.. రమేశ్ బాబు కుమార్తె భారతి ఘట్టమనేని హీరోయిన్‌గా తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి రంగం సిద్ధం చేసుకుంటోంది.

ఇంకా వీరే కాకుండా మహేశ్ బాబు బావ.. నటుడు సుధీర్ బాబు పెద్ద కుమారుడు చరిత్‌తో పాటు చిన్న కుమారుడు దర్శన్ త్వరలోనే సినీ రంగంలోకి రాబోతున్నారు. మొదటి తరం సూపర్‌స్టార్, రెండో తరం ప్రిన్స్ స్థాయిలో రాణించగా, ఈ మూడో తరం వారసులు తమదైన ముద్ర వేసి ఘట్టమనేని ఫ్యామిలీ సినీ వారసత్వాన్ని ఏ స్థాయిలో నిలబెడతారో చూడాలి.

## రష్మిక మందన్నా మైసా టీంతో ప్రభాస్ కల్కి 2898 ఏడీ స్టంట్ మాస్టర్






పుష్ప ఫ్రాంచైజీతో పాన్ ఇండియా స్థాయిలో సూపర్ స్టార్ డమ్ సంపాదించింది కన్నడ హీరోయిన్ రష్మిక మందన్నా. ఈ భామ లీడ్ రోల్‌లో నటిస్తున్న మరో పాన్ ఇండియా చిత్రం మైసా. ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రానికి ప్రభాస్ కల్కి 2898 ఏడీ ప్రాజెక్ట్‌కు పనిచేసిన ఆండీ లాంగ్ గ్యుయెన్ స్టంట్ మాస్టర్‌గా పని చేస్తున్నాడు. అంతేకాదు యాక్షన్ బ్లాపై పనిచేసేందుకు ఇప్పటికే ఆండీ లాంగ్ గ్యుయెన్ టీం కేరళలో ల్యాండింగ్ కూడా అయినట్టు సమాచారం. షూటింగ్ కూడా త్వరలోనే మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. రష్మిక మందన్నా సినిమాలో తారక్ పొన్నప్ప నటించడం ఇది రెండోసారి. మైసా సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. ఈ డెబ్యూ డైరెక్టర్ ఇటీవలే మైసా నుంచి రష్మిక మందన్నా అగ్రెసివ్ లుక్ విడుదల చేయగా.. గూస్‌బంప్స్ తెప్పించడం ఖాయమని చెప్పకనే చెబుతోంది.

అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. శ్రీవల్లిగా డీగ్లామరస్ రోల్‌లో ఇరగదీసిన రష్మిక మందన్నాను మరి కొత్త దర్శకుడు మైసా సినిమాలో ఎలా చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## శ్రీలంకలో ఫుల్ స్వింగ్‌లో 'పెద్ది' షూటింగ్ .. ఆ లోకేషన్‌లో షూటింగ్ వెనక కారం ఏంటి?



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్యాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'పై ప్రేక్షకుల్లో అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. 'ఉప్పెన'తో సెన్సేషన్ సృష్టించిన బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే భారీ క్రేజ్ సంపాదించుకుంది. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' టీమ్ ప్రస్తుతం శ్రీలంకలో కీలకమైన షెడ్యూల్‌లో బిజీగా ఉంది. అక్కడ రామ్ చరణ్ – జాన్వీ కపూర్ జంటపై ఓ అందమైన పాటను చిత్రీకరి స్తున్నారు. ఈ పాటకు ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో, ఇది విజువల్‌గా, మ్యూజికల్‌గా గ్రాండ్ ట్రీట్‌గా మారబోతోందని ఫిల్మ్‌నగర్ టాక్. రామ్ చరణ్ కూడా ఇటీవల శ్రీలంక బయలుదేరుతుండగా ఎయిర్‌పోర్ట్‌లో కనిపించారు. ఇంతలో, శ్రీలంక లొకేషన్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. డైరెక్టర్ బుచ్చిబాబు సానా, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు కలిసి దిగిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఆ ఫోటోల్లో ఇద్దరూ ఒక పాత రైల్వే ట్రాక్ టన్నెల్ ముందు నిలబడి ఉన్నారు. ఈ లొకేషన్ చూసి ఫ్యాన్స్‌లో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఇది కేవలం సాంగ్ కోసం మాత్రమేనా? లేక సినిమాలో కీలకమైన యాక్షన్ లేదా ఎమోషనల్ సీక్వెన్స్‌కు సంబంధించిందా? అని ముచ్చటించుకుంటున్నారు. ఆ టన్నెల్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేకమైన భావోద్వేగ టచ్ ఇస్తుందని అంచనా. రత్నవేలు వంటి టాప్ సినిమాటోగ్రాఫర్ ఈ ప్రాజెక్ట్‌లో ఉండటంతో, విజువల్స్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటాయని ఫ్యాన్స్ నమ్మకం. బుచ్చిబాబు, రత్నవేలు ఇద్దరి కాంబినేషన్ పిక్స్ ఆ అంచనాలను మరింత పెంచాయి. మొత్తానికి, 'పెద్ది' టీమ్ శ్రీలంకలో ఫుల్ స్వింగ్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో చరణ్‌ను మల్టిపుల్ లుక్స్‌లో చూడబోతున్నారని టాక్. 2026 మార్చి విడుదల లక్ష్యంగా సినిమా శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంటోంది. ఈ చిత్రంతో రామ్ చరణ్ క్రేజ్ మరింత పెరగడంఖాయం.

## ప్రభాస్ 'కల్కి' మరో వివాదం..

### సినిమా క్రెడిట్స్ నుంచి దీపికా పదుకొణె పేరు తొలగింపు.?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'కల్కి 2898 AD' మరో కొత్త వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమాలో కీలక పాత్ర పోషించిన అగ్ర నటి దీపికా పదుకొణె పేరును ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో స్ట్రీమింగ్ అవుతున్న చిత్రం చివరి క్రెడిట్స్ నుంచి మేకర్స్ తొలగించారంటూ సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. 'కల్కి 2898 %ూణ%' సీక్వెల్ నుంచి దీపికా పదుకొణె తప్పుకున్నట్లు నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ వివాదం సద్దుమణగక ముందే ఇప్పుడు ఓటీటీలో ఉన్న కల్కి ఫస్ట్ పార్ట్‌లో క్రెడిట్స్ నుంచి దీపికా పదుకొణె పేరును తొలగించినట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరలవుతున్నాయి. దీపికా పేరును తొలగించడంపై దీపికా అభిమానులు, నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు. అయితే ఒకవైపు పేరును తొలగించలేదంటూ పలువురు కామెంట్లు చేయడం మొదలుపెడుతున్నారు. కాగా ఈ వివాదంపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వవలసి ఉంది.

## అదే జరగకపోతే ఇండస్ట్రీ నుండి వెళ్లిపోతా..

### రాజేంద్ర ప్రసాద్ సంచలన కామెంట్స్



టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఆయన పేరు చెప్పగానే ముఖంపై నవ్వు పూస్తుంది. మూడు దశాబ్దాలకుపైగా సినీ ప్రస్థానంలో అశేషమైన అభిమానాన్ని సంపాదించుకున్న ఈ నటుడు, ఇప్పటికీ తన హాస్యంతో, అభినయంతో ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నారు. 'లేడీ టైలర్', 'ఆహా నా పెళ్లంటా', 'మిస్టర్ పెళ్లాం', 'మాయా బజార్', 'జులాయి', 'సరైనోడు' వంటి అనేక సినిమాల్లో తన నటనతో తెలుగు ప్రేక్షకుల హృద యాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఇక ఇటీవల కాలంలో కూడా రాజేంద్ర ప్రసాద్ విలన్, క్యారెక్టర్, తండ్రి పాత్రల్లో తనదైన శైలిలో నటించి తన నటనకు న్యాయం చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన చేతిలో రెండు కీలక ప్రాజెక్టులు ఉన్నాయి. వాటిలో ఒకటి బాలకృష్ణ హీరోగా తెరకెక్కుతున్న సినిమా కాగా, మరోటి శర్వానంద్ నటిస్తున్న చిత్రమని సమాచారం. ఇదే సమయంలో సినీ వర్గాల సమాచారం ప్రకారం, రాజేంద్ర ప్రసాద్ త్వరలోనే ఒక కొత్త వెబ్ సిరీస్‌లో ప్రధాన పాత్రలో కనిపించబోతున్నారని తెలుస్తోంది రవితేజ నటించిన మాస్ జాతర సినిమాలో కూడా రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషించారు. అయితే ఆ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిన్న రాత్రి జరగగా, ఆ కార్యక్రమంలో సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ తాజా వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రవితేజ హీరోగా నటిస్తున్న 'మాస్ జాతర' సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ఇటీవలి కాలంలో అన్ని మసాలాలు సరిగ్గా కలిసిన మాస్ సినిమా రాలేదు. ఆ లోటును తీర్చేది ఈ మాస్ జాతర" అని విశ్వాసంగా తెలిపారు. అంతేకాకుండా, "ప్రేక్షకులు థియేటర్‌లో ఈ సినిమాను చూస్తే ఖచ్చితంగా ఆనందంతో తేలిపోతారు" అని అన్నారు. తన మాటలతో అందరినీ ఆశ్చర్యపరుస్తూ, "ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోకపోతే నేను సినిమాల నుంచి తప్పుకుంటాను" అని రాజేంద్ర ప్రసాద్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తన కెరీర్‌లో ఎందరో తారలతో కలిసి పనిచేసినప్పటికీ, రవితేజతో ఇదే తన మొదటి కాంబినేషన్ అని చెప్పారు. రవితేజతో కలిసి పనిచేయడం ప్రత్యేక అనుభూతిగా ఉంది. మాస్ జాతర అనే అద్భుతమైన సినిమాను చేయడానికి ఇంత సమయం పట్టింది. దర్శకుడు భాను అద్భుతంగా తెరకెక్కించారు. నా పాత్ర గురించి ఇప్పుడే చెబితే థ్రిల్ పోతుంది , థియేటర్‌లో చూసి ఆనందించండి" అని అన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146




**తొవ్వ , హన్మకొండ ప్రతినిధి ,అక్టోబర్ 29:**
మొంథా తుపాను ప్రభావంతో వరంగల్, హనుమకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజల భద్రతపై అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సూచించారు.జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మున్సిపల్, పంచాయతీరాజ్, రోడ్డు భద్రత తదితర శాఖల అధికారులతో ఎంపీ డాక్టర్ కావ్య టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరే ప్రమాదం ఉన్న గ్రామాలు, కాలనీల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, చెరువులు, వంతెనల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి అని ఎంపీ సూచించారు. రైతుల పంటలకు నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల నేపథ్యంలో ఎవరూ చేపలు పట్టడానికి, నీటి ప్రవాహాల వైపు వెళ్లరాదని ఎంపీ ప్రజలను హెచ్చరించారు.అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లవద్దని, అత్యవసర సహాయార్థం అధికారులు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్లకు సంప్రదించాలని ఎంపీ గారు విజ్ఞప్తి చేశారు.వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సహాయక బృందాలను సిద్ధం చేయాలని, అవసరమైన ఆహారపదార్థాలు, వైద్య సాయం, ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని కలెక్టర్లకు ఎంపీ డా.కడియం కావ్య సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో వర్షాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు.

# ప్రమాదపుటంచున చెరువులు

## ఉదృతంగా ప్రవహిస్తున్న చెరువుల మత్తళ్లు,

## తీవ్ర ఆవేదనతో వరి పొలాల రైతులు,



తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి అక్టోబర్ 29,
మొంథ తుఫాను ప్రభావంతో కురవి మండలంలో అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో చెరువులు ప్రమాదపటంచున్న ఉన్నట్లు ఆయా గ్రామాల రైతులు తెలిపారు. బుధవారం ఉదయం 6:30 7:00 నుంచి నాన్ స్టాప్ గా వర్షం పడటంతో చెరువులు నిండి మత్తల్లు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి, మల్యాల నేరడ నుంచి వచ్చే వరద కురవి నుండి అయ్యగారిపల్లి పెద్ద చెరువు, ఎర్రగుంట చెరువులకు బారీగా వరద



రావడంతో అలుగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అయ్యగారి పల్లి చెరువుల నుండి వెళ్లే వరద చింతపల్లి పెద్ద చెరువుకు, అక్కడ నుంచి ధర్మారం చెరువుకు వరద ప్రవహిస్తుంది. కొరివి నుంచి వచ్చే వరద అయ్యగారి పెల్లి పెద్ద చెరువుకు రావటంతో పెద్ద చెరువు మత్తడి ఉదృతంగా ప్రవహిస్తున్నాయి, కొత్తూరు సి, గుజిలి తండ మధ్యలో మద్దెల వాగుకు అయ్యగారి పల్లి రెండు చెరువుల వరదరావడంతో



రాకపోకలు నిలిపివేసినట్టు పంచాయతీ కార్యదర్శి అశోక్ తెలిపారు. చింతపల్లి పెద్ద తండా, కొత్త తండ నుంచి సీరోలు మండల కేంద్రానికి వెళ్లే రహదారిలో మూడు చోట్ల వాగులు ఉదృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిపివేసినట్లు ఎస్సై సంతోష్ తెలిపారు. వాగు దాట గలమనే సాహసం ఎవరూ చేయవద్దని ప్రమాదంలో చిక్కుకోవద్దని తెలిపారు. అయ్యగారి పల్లి పెద్ద చెరువు కట్ట గత సంవత్సరం సెప్టెంబర్ లో వచ్చిన భారీ వర్షాలకు తెగిపోవడంతో డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ చొరవతో కట్ట నిర్మాణం చేపట్టారు. ఉదయం వర్షం కురిసినట్టుగానే రాత్రిపూట కురిస్తే ఇప్పుడు మళ్లీ అదే కట్ట పెద్దమ్మ తల్లి గుడి దగ్గర కట్ట తెగే ప్రమాదంలో ఉన్నట్లు రైతులు తెలిపారు. చింతపల్లి చెరువు కూడా ప్రమాదపు టంచులో ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇరిగేషన్ అధికారులు చెరువు కట్టలను పరిశీలించాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. చేతికొచ్చిన పంట నేలపాలు అవుతుండడంతో రైతులు తీవ్ర ఆవేదనలో కొట్టుమిట్టాడుతున్నారు.

## వర్షాన్ని సైతం లెక్కచేయ్యకుండా నిరసన దీక్ష చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి.

**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి పార్టీ నాయకులు సంఘీభావం.**

**-దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి.**

బయ్యారం,తోవ్వ,అక్టోబర్ 29.
బయ్యారం మండలంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి, చల్లా గోవర్ధన్ యాదవ్ గత రెండు రోజులుగా తనపై హత్యాయత్నం చేసిన సొంత పార్టీ నాయకులను అరెస్టు చేయాలంటూ పోలీసుల వైఖరిని నిరసిస్తూ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన దీక్ష చేపట్టారు.మొంథో తుఫాన్ వర్షం సైతం కూడా లెక్కచేయకుండా నిరసన దీక్షను బుధవారం కొనసాగించారు. దీక్షకు మండలంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామ శాఖ నాయకులు సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత పార్టీలోని నాయకులకు రక్షణ కరువైందని,మండల ప్రజలకు, స్థానికులకు ఏమి రక్షణ కల్పిస్తారని ఎద్దేవా చేశారు.మండలంలో భౌతిక దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేయాలని చూడటం చట్టాన్ని వారి చేతిలోకి తీసుకోవడమేంటని,చట్టాన్ని పరిరక్షించాల్సిన అధికారులు మౌనంగా ఉండడం దేనికి సంకేతం అని వారు ప్రశ్నించారు.ఇప్పటికైనా హత్యాయత్నం,భౌతిక దాడులు చేసిన వారిపై చట్టపరంగా పోలీస్ అధికారులు శిక్షించి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం,కమిటీ సభ్యులు తుడుం వీరభద్రం,కొదుమూరి నాగేశ్వరరావు,నేతగాని రాకేష్ రామచంద్రపురం కాంగ్రెస్ నాయకులు పోలిపోయిన వెంకటేశ్వర్లు వీరభద్రం బండి యాదగిరి నాయక్ , బీసీ నేత వినయ్ కుమార్ గౌడ్ ఇరుస్లాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేస నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



# బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల ఏర్పాట్ల పై సమీక్ష

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి

## మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మంచాల సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి

తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29



మంచాల మండలం ఆరుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుగ్గ రామలింగేశ్వరస్వామి జాతర ఉత్సవాల ఏర్పాట్ల స మీక్ష సమావేశం జరిగింది నవంబర్,5వతేదీనుండిప్రారంభమయ్యేబుగ్గరామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యం కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయాలో దేవాలయ శాఖ అధికారులు. దేవాలయ ుకమిటీవి ుటీసభ్యులుగ్రామస్తులు కలిసిచర్చించడంజరిగిందిఅన్నారు జరిగిందిఅనంతరంబుగ్గరామలింగేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తుల వాహనాలకోసంఏర్పాటుచేసేపార్కింగ్ స్థలం వేలంపాట నిర్వహించడం జరిగింది,ఈ వేలంపాటలో ఆరుట్ల గ్రామానికి చెందిన గుడ్డిమల్ల గిరి ముదిరాజ్ పార్కింగ్ వేలం 2లక్షల 5వేల850రూపాయలకువేలంపాట దక్కించుకున్నాడు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంచాల వ్యవసాయ సహకార సంఘంచైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి ఆరుట్ల మాజీ సర్పంచ్,కొంగరవిష్ణువర్ధన్,రెడ్డిహాజరై మాట్లాడుతూ, బుగ్గ రామలింగేశ్వర స్వామి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మల్ రెడ్డిరంగారెడ్డిగారిసహకారంతో కబీర్దాస్ మందిరంగుట్టపైకి సిసిరోడ్డు వేయటం జరిగిందన్నారు దాతల సహకారంతో లడ్డు కౌంటర్ నిర్మాణంకూడాపూర్తిఅయ్యిందిఅన్నారుబుగ్గరామలింగేశ్వరస్వామిఆలయంనుండిబుగ్గ తండవరకు రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారుత్వరలోగెస్ట్ హౌస్,నిర్మాణం పనులు కూడా జరుగుతాయన్నారు ఎమ్మెల్యే మల్,రెడ్డి రంగారెడ్డి సహకారంతో రాబోయే రోజుల్లో బుగ్గ రామలింగేశ్వర ఆలయాన్నిమరింత అభివృద్ధిచేయిస్తాం అని అన్నారు బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవాలయ కమిటీ సభ్యులు దేవాదాయశాఖ అధికారులు బుగ్గ రామలింగేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అన్నివిధాలుగా సౌకర్యాలు కల్పించాలి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి అన్నారు ఈకార్యక్రమంలో ఎంపీఓ ఉమారాణి,పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, బుగ్గ రామలింగేశ్వరస్వామిదేవాలయం ఈవో శ్రీనివాస్,రెడ్డి, ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లిభాస్కర్, దేవాలయకమిటీసభ్యులు ,ఆనంగళ్ల యాదయ్య వెదిరె.రమణారెడ్డిమానిపాటివెంకటేష్,ఎన్నుదులసురేష్,దాసరమోనిరమేష్,గ్రామస్తులు. చిందం శ్రీశైలంప్రజాగళందామెరభూపాల్,కావలిరమేష్,ఇందిరమ్మకమిటీసభ్యుడుబుట్టికృష్ణముదిరాజ్,కొత్తపల్లిమహేందర్ గౌడ్,తదితరులుపాల్గొ న్నారు

# ప్రయాణికులను ఆదుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్,

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలోనే ఉంటది సంతృప్తి,

## ప్రయాణికులకు ప్రతి ఒక్కరు చేయూ తనందించాలి,

**తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి అక్టోబర్ 29,**



భారీ వర్షాల నేపథ్యంలో స్టేషన్ రాతిమడుగు రైల్వే స్టేషన్ లో కోణార్క్ ఎక్స్ప్రెస్ ఆగిపోవడంతో ప్రయాణికులు అన్న పానీయాలు లేక ఇబ్బందులు పడుతుంటే మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వయ్య తన సిబ్బందితో కలిసి ప్రయాణికులకు అరటి పండ్లు వాటర్ బాటిల్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. బుధవారం మండలంలోని స్టేషన్ గుండ్రాతి మడుగు రైల్వే స్టేషన్ లో కోణార్క్ ఎక్స్ప్రెస్ ను రైల్వే అధికారులు నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురైనట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలుసుకొని వెంటనే ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు స్టేషన్ గుండ్రాతి మడుగు చేరుకొని ప్రయాణికులకు తినుబండారాలు పానీయాలు మంచినీళ్లు అందించడం జరిగిందని తెలిపారు. ఆపదలో ఉన్న వారిని మానవత్వం కలిగిన ప్రతి మనిషి ఆదుకోవాలని సూచించారు. తుఫాను నేపథ్యంలో డోర్నకల్ రైల్వే స్టేషన్ గార్ల స్టేషన్లలో భారీగా వరద పట్టాలపైకి చేరడం తో ఎక్కడి రైళ్లను అక్కడ నిలిపివేయడం జరిగిందని ఆయన అన్నారు. చిన్న స్టేషన్ లు కావడంతో తిను బండారాలు ఏమి దొరకపోవడంతో ప్రయాణికులకు చేయూతనందించినట్లు ఆయన తెలిపారు.

### ప్రయాణికులకు యువ నాయకుడు చేయూత,

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండ్రాతి మడుగు పిఎసిఎస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి తనయుడు యువ నాయకుడు గార్లపాటి భరద్వాజ్ రెడ్డి స్టేషన్ గుండ్రాతిమడుగులోని రైల్వే ప్రయాణికులకు వాటర్ బాటిల్లు బిస్కెట్లు అరటి పండ్లు జామ పండ్లు అందించినట్లు గార్లపాటి భరద్వాజ రెడ్డి తెలిపారు. రైల్వే ప్రయాణికులు ఆకలితో ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని యూత్ బృందాన్ని వెంట తీసుకొని రైల్వే స్టేషన్ చేరుకొని పండ్లు మంచినీళ్లు అందించి తన ఉదారత ను చాటుకున్నారు.

# మహిళపై దాడి కేసులో దోషులకి జైలు శిక్ష

యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: అక్టోబర్ 29

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో నర్సాపురం గ్రామంలో 2019 సంవత్సరంలో నమోదైన కేసులో గ్రామానికి చెందిన కావటి మహేష్, కాబట్టి నరేష్, కాబట్టి శివ, ఎనుగుల ఉప్పలయ్య ,జక్కుల రామకృష్ణ మరియు కావటి సుదర్శన్ అనే ఆరుగురు నిందితులు మహిళపై దాడి చేసి గాయపరిచిన సంఘటనలపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు అధికారి పి శివ నాగ ప్రసాద్ ఆధారాలను సేకరించి సాక్షులతో కోర్టులో ఛార్జ్ సీటు సమర్పించారు. శనివారం ఎస్ శిరీష అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు రామన్నపేట వారు నిందితులందరినీ దోషులుగా నిర్ధారించి, ప్రతి ఒక్కరికి ఒక సంవత్సరం శిక్షతోపాటు రూపాయలు 500 జరిమానా విధించారు. ఈ కేసు విచారణలో ఏపిపి వెంకట అవినాష్ సమర్థంగా వాదించారు .కేసు విజయవంతం పూర్తి కావడంతో సహకరించిన సిడిఓ ఏ రామాచారి వలిగొండ పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# గోపరాజుపల్లి మార్కెట్ లో తడిసి ముద్దయిన ధాన్యం

**యాదాద్రి జిల్లా :వలిగొండ: తొవ్వ ప్రతినిధి: అక్టోబర్ 29 :**



వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి వ్యవసాయ మార్కెట్ లో రైతులు వరి ధాన్యాన్ని తీసుకువచ్చి

నెల రోజులు కావస్తున్నప్పటికీ నేటి వరకు ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో భారీ వర్షాల నేపథ్యంలో ధాన్యం మొత్తం తడిసి ముద్దయినది, ఇటీవల కురిసిన వర్షాలతో ధాన్యం మొలకెత్తినది. రైతన్నలు బుధవారం భారీ వర్షం వస్తున్నప్పటికీ మార్కెట్లో తడిసిన ధాన్యాన్ని చూస్తూ లబోదిబోమంటూ కన్నీరు పెట్టారు. ప్రభుత్వం వెంటనే తడిసిన ధాన్యాన్ని వెంటనే వేగవంతంగా కొనుగోలు ప్రారంభించాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు సంగిశెట్టి చంద్రయ్య, పాలకూర్ల అంజయ్య, మంటిపల్లి రామకృష్ణ , వల్లమాల రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి.

బయ్యారం,తోవ్వ,అక్టోబర్ 29.



మండలంలోనీ టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘానికి చెందిన ఉపాధ్యాయుడు గుండెపోటుతో మృతిచెందిన ఘటన బయ్యారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే ముస్తఫానగర్ నివాసి ఎస్కే.మౌలా (60) బయ్యారం ఎంపీపీస్ ఐజీ రోడ్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నాడు.బుధవారం మధ్యాహ్నం 2:30 సమయంలో తన నివాసంలో విపరీతమైన గుండెనొప్పితో ఇబ్బంది పడుతూ కుప్పకూలిపోయారు.కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించెందుకు ప్రయత్నం చేస్తుండగా ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకులు,పలువురు ఉపాధ్యాయులు మృతికి సంతాపం తెలిపారు.మృతుడికి భార్య బిస్మిల్లా,కూతురు ఆశ,కొడుకు అజిత్ ఉన్నారు.ఈ ఘటనతో ముస్తాఫనగర్ కాలనీలో విషాదచాయాలు అలుముకున్నాయి.

# రైలు ప్రయాణికులకు పోలీసుల ఆపన్న హస్తం.

## –సీఐ రవికుమార్.



**బయ్యారం,తోవ్వ,అక్టోబర్ 29.**

మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో బుధవారం ఉదయం నుండి ఎడతెరిపి లేని వర్షం కురుస్తున్న కారణంగా రైల్వే ట్రాక్ పై నీరు నిలిచిపోవడంతో ఎక్కడి ట్రైన్స్ అక్కడే ఆగిపోవడంతో కోణార్క్ ఎక్స్ ప్రెస్ ప్రయాణిస్తున్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.విషయం తెలుసుకున్న బయ్యారం సీఐ రవి కుమార్ జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు ప్రయాణికులకు సహాయం అందిచ్చేందుకు మేమున్నామంటూ గుండ్రాతిమడుగు రైల్వే స్టేషన్ లో ఆగి ఉన్న రైలులో ప్రయాణికులకు తినడానికి ఏమి దొరకకపోవడంతో గంటల తరబడి వేచి చూస్తున్న చిన్న పిల్లలు,వృద్ధులు,ప్రయాణికుల ఇబ్బందులను గమనించిన మండల పోలీస్ యంత్రాంగం బయ్యారం సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో స్థానికులు, తమ సిబ్బందితో కలిసి గుండ్రాతిమడుగు రైల్వే స్టేషన్లో కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైలు ప్రయాణికులకు బ్రెడ్, అరటి పండ్లు, మంచినీరు,బిస్కెట్ ప్యాకిట్స్, వారికి తినడానికి ఆహార పదార్థాలను అందించి పోలీసు తరపున ఆపన్న హస్తం అందించి రైలు ప్రయాణికులను ఆదుకున్నారు.వీరి సేవలకు రైలు ప్రయాణికులు, కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మైహబూబి, ఇతర పోలీస్ సిబ్బంది,బయ్యారం గ్రామస్తులు,నాయకులు, వైస్ రెడ్డి, ఎల్లావుల మల్లయ్య,కృష్ణ, కోటి,ఆశ,కొల్లా వెంకటేశ్వరరావు,నరేందర్, సుమన్,మాధవరావు,సాయి,సైదులు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు మిస్సింగ్ కేస్, కేసు నమోదు

జాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి బీఅక్టోబర్ 29



రామన్నపేట మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన శివరాత్రి తేజ తన భార్య శివరాత్రి శిరీషను వేధింపులకు గురి చేశాడు . ఈ విషయంను కుటుంబ సభ్యులకు, కుల పెద్ద మనుషులకు చెప్పడం తో వారు మందలించారు. శివరాత్రి తేజ తేది 25.10.2025 శనివారం ఉదయం 05.30 గంటలకు ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్లి పోయినాడు. బందువుల దగ్గర చుట్టుపక్కల వెతికినా కూడా ఆచూకీ తెలియలేదు. భార్య శివరాత్రి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని రామన్నపేట ఎస్సై డి నాగరాజు తెలిపారు



